# కలియుగ ప్రహ్లాద

గ్రంథకర్త:

దామరాజు పుండరీకాక్షుఁడు

గుంటూరు.

[వెల ౦—౧౦—౦

భరతఖండము

23

NATIONAL ARCHIVES LIBRARY
No 2792
Date 3.3.72
GOVT. OF INDIA

NATIONAL ARCHIVES OF INDIA

# ಬಾಂಬೆ ಇಂದ್ರಭವನ

ಮೈಸೂರಿನ:-
ಪ್ರಖ್ಯಾತಿಯಾದ
ಶುಚಿಯಾದ
ಅಚ್ಚುಕಟ್ಟಾದ
ಜನರೆಲ್ಲರಮೆಚ್ಚುಗೆಯನ್ನು
ಅತಿ ಹೆಚ್ಚಾಗಿ ಪಡೆದಿರುವ
ಮತ್ತು
ಗಾಳಿ ಬೆಳಕುಗಳಿಂದ
ಕೂಡಿದ

# ಫಲಾಹಾರ ಮಂದಿರ

ಸಯ್ಯಾಜಿರಾವ್ ರೋಡು, ಮೈಸೂರು.


ಶ್ರೀ ನೀಲಕಂಠೇಶ್ವರ ಪ್ರಿಂಟಿಂಗ್ ವರ್ಕ್ಸ್, ಸುಲ್ತಾನ್‌ಪೇಟೆ, ಬೆಂಗಳೂರು ಸಿಟಿ.

## ದಯವಿಟ್ಟು ಒಂದುಸಲ ಉಪಯೋಗಿಸಿ ನೋಡಿ.

**ಡಿ. ಎಂ. ಎಂ. ಅಗರುಬತ್ತಿಗಳು**

ಅನೇಕ ಎಗ್ಜಿಬಿಷರ್ಗಳಿಂದ ಉತ್ತಮವಾದುವೆಂದು
ಯೋಗ್ಯತಾಪತ್ರಗಳನ್ನೂ, ಚಿನ್ನದ ಪದಕಗಳನ್ನೂ
ಪಡೆದಿರುತ್ತೇವೆ.

ನಮ್ಮ ಅಗರುಬತ್ತಿಗಳು ಉತ್ತಮವಾಗಿಯೂ,
ಬೆಲೆಯಲ್ಲಿ ಸುಲಭವಾಗಿಯೂ ಇವೆ.

**ಒಂದು ಸಲ ಉಪಯೋಗಿಸಿದರೆ ನಿಮ್ಮ ಮನಸ್ಸು
ತೃಪ್ತಿಯಾಗದೆ ಇರದು.**

Registered Trade Mark

ನೀವು ಕೊಳ್ಳುವಾಗ ನಮ್ಮ ಟ್ರೇಡ್ ಮಾರ್ಕನ್ನು
ಗಮನಿಸಿ ನೋಡಿ ತೆಗೆದುಕೊಳ್ಳಿ.

**ಎಂ. ಮುದ್ದಣ್ಣ ಅಂಡ್ ಸನ್ಸ್,**
**ಉತ್ತಮ ತರಹೆ ಅಗರಬತ್ತಿ ತಯಾರಿಸುವವರು,**
158, ಅವೆನ್ಯೂರೋಡ್, ಬೆಂಗಳೂರು ಸಿಟಿ.

---

## ಸ್ವಾಮಿ ವಿವೇಕಾನಂದ ಬೃಂಗಾಮಲಕ ತೈಲ

**ಮೆದುಳನ್ನು ತಂಪಾಗಿಡಲು ಉತ್ತಮವಾದದ್ದು**

ಎಲ್ಲಾ ವಿಧವಾದ ತಲೆನೋವುಗಳಿಗೂ ಸಿದ್ಧೌಷದ

ಇದರ ಗುಣಗಳೆಲ್ಲವನ್ನು ನಾವು ಶ್ಲಾಘಿಸುವುದಕ್ಕೆ ಬದಲು
ಒಂದು ಸಲ ಉಪಯೋಗಿಸಿದರೆ ಅದರ ಗುಣ ತಿಳಿಯುತ್ತೆ

Patriotic poems. 22

స్వరాజ్యసోపాన పంక్తి ౫.

# కలియుగ ప్రహ్లాద.

ఇందు సత్యాగ్రహ ప్రబోధము మొదలుకొని పంజాబుహత్యలు,
ఖిలాఫతుసమస్య, తిలకుమరణం, గాంధియుగారంభము, కలకత్తా
నాగపుర మహాసభలు, విజయవాడ సమావేశము, కోటి
వసూళ్ళు మొదలగు విషయములతో మహమ్మదాలీ
షౌకతాలీ గోపాలకృష్ణయ్యగార్ల అరెస్టులవరకును
దేశీయచారిత్రి మంచి కీర్తనలతోడను,
చక్కని పద్యములతోడను సులభశైలిలో వ్రాయబడినది.

---

గ్రంథకర్త

దామరాజు పుండరీకాక్షుడు,

గుంటూరు.

---

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

---

కాపీరైటు.] [వెల 0—10—0

## మా పోషకులు.

### —* అభిమాన పోషకులు *—

శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు.

టంగుటూరి ప్రకాశం పంతులుగారు.

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు.

### — పోషకులు —

అయ్యదేవర కాళేశ్వరరావుగారు. బెజవాడ.

దాసు మధుసూదనరావుగారు, బెజవాడ.

చల్లపల్లి రంగయ్యపంతులుగారు, రాజమండ్రి.

బులుసు సాంబమూర్తిగారు, కాకినాడ

కొమ్మల సుబ్బారాయుడుగారు, పెదపట్నం.

ఇ. లక్ష్మరాజుగారు విశాఖపట్నం.

పట్నం వెంకటసుబ్బారాయుడుగారు, కొరుటూరు, నెల్లూరుజిల్లా.

సి. వి. రంగంశెట్టిగారు, నారాయణవరం, చిత్తూరుజిల్లా.

వి. సుదర్శననాయుడుగారు, పూమాంగాడు, చిత్తూరుజిల్లా.

శిరిగుప్ప నారాయణప్పగారు, బండమీదపల్లె, అనంతపురం తా॥

కె. రాజగోపాలాచార్యులుగారు, తిరుపతి.

సి. వి. ఎస్. నారాయణరావుగారు, గుంటూరు.

చింతమనేని బావయ్యగారు, గుంటూరు.

అంచె శివయ్యగారు, గుంటూరు.

ఉన్నవ లక్ష్మీనారాయణగారు, గుంటూరు.

ఎరికలపూడి రామచంద్రరావు, ఎరికలపూడి.

పరుచూరి చినబసవయ్య, వడ్లమూడి.

శ్రీ వెంకటేశ్వర పుస్తక భాండాగారము, నందిమంగళం సేలం.

జి. మంగిరెడ్డి, పద్దిరెడ్డిగార్లు, రంగూన్.

# కృతి

తే॥ గీ॥ బ్రాహ్మణ కులంబున పరశురాముఁడగుచు
క్షత్రియకులాన శ్రీరామచంద్రుఁడగుచు
నాలవకులాన రుక్మిణీలోలుఁడగుచు
కొరతదీర్పంగ వైశ్యులకులమునందు
జననమొందిన గాంధిదేవుని పదాబ్జ
ముల సమర్పింతు నీగ్రంథమిల వెలుంగ॥

---

సీ॥ దక్షిణాఫ్రికయందు తన సోదరులగావఁ
బడరాని యిక్కట్లు బడినవాఁడు
తెల్లవారలుబెట్టు తిప్పలన్నిటి కోర్చి
సత్యాగ్రహముబూను సత్యశాలి
ఎల్లప్రాణువులకు నెంతేని యాపద
నోపజాలని యహింసాపరుండు
బాధలెంతలుగల్గఁ బ్రాణమేపోయిన
హరిభక్తి విడువని పరమమాని
తే॥ గీ॥ నరులకైనను ఘన నిశాచరులకైన
యలవిగావట్టి ప్రహ్లాదుఁడనగ వెలయు
ఘనుఁడు కలియుగ ప్రహ్లాద గాంధి చరిత
వినుఁడు జనులార వీనుల విందుమీఱ॥

# తొలిపలుకు

అయ్యలారా,

నేను రాజకీయ సంబంధమగు హరికథ నొకటి "కలియుగ ప్రహ్లాద" అను పేరుతో వ్రాసెదనని ప్రకటించి యుంటిని. 'కలియుగ ప్రహ్లాద' అను నామము శ్రీమహాత్మాగాంధికే వర్తించును. అట్టి పేరుతో వ్రాయుపొత్తము ఆమహాత్ముని జీవిత చరిత్రయే వర్ణించ వలయును. కాని జీవితచరిత్రనంతయు వ్రాయునెడల ఒక కథకన్న చాల యెక్కువయగును. కావున నేను మహనీయుని జీవితచరిత్రమంతయు రెండుభాగములుగా వ్రాయ నెంచితిని. అందు మొదటి భాగమునందు మహాత్ముని బాల్యమును, దక్షిణాఫ్రికా చర్యలును కైరా, చాంపరాన్ మొదలగు విషయములును వర్ణింపబడినవి. రెండవభాగములో సత్యాగ్రహవ్రతప్రబోధము హిందూదేశమున మొదలు పెట్టినది మొదలు కొని మొన్నటి అలీసోదరులనిర్బంధము వరకును వర్ణింపబడినవి. ప్రస్తుత మురెండవ భాగము ప్రబోధమున కవుసరమగుటచే దానినే ముందు ప్రకటింపమని చాలమంది కోరగా నీపొత్తమును ప్రకటించితిని. తదుపరి వేరొక మాసములో మొదటిభాగము వెలువడును.

ఈకథయందు కొన్నిమట్లు కీర్తనలు వ్రాయబడినవి. క్రొత్త వాటిని వ్రాసినయెడల సామాన్య హరిదాసులకందరికి ఫణితికుదరదను భయముతో ఇదివరకు హరిదాసులందరు విరివిగాపాడుచున్న శ్రీనారాయణదాసు, బాలాజీదాసుగార్ల ప్రఖ్యాతిగాంచిన కొన్నికొన్ని కీర్తనలకు సరియైనఫణితితో వ్రాసితిని. అందరికి యనుకూలముగానుండునట్లు చేయుటకిదియే యుత్తమమని కొందరు హరిదాసులు నాకుసూచించిరి. ఇందు కొందరుస్నేహితులు నాకు ప్రకటింపబంపిన ఒకటిరెండు కీర్త

వల నాయా సందర్భోచితముగ నిమిడ్చితి. నాపూర్వ గ్రంథములలోని కొన్ని కొన్ని పద్యముల నాయాసందర్భముల మరల నుదహరింపక తప్పినదిగాదు. లోపముల కెల్లరు క్షమింతురుగాత.

ఈసందర్భమున నాబాల్యమిత్రుడును గుంటూరుజిల్లా వడ్లమూడి గ్రామకాపురస్థుడును కమ్మకులపావనుండును ఉత్సాహభరితుడును, అగు శ్రీవడ్లమూడి చినబసవయ్య యీ గ్రంథముద్రణమునకు పలయుధనమిచ్చి నన్ను ప్రోత్సాహపరచి ప్రస్తుతోద్యమమునకు తోడ్పడినందుకు నాహృదయపూర్వక వందనము లర్పించుచు, శ్రీగాంధిపరమేశ్వరుడితనికి ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధి నొసగి దేశసేవజేయు సమర్థతనిచ్చుగాతయని ప్రార్థించుచున్నాను.

ఇట్లు విన్నవించు,

గ్రంథకర్త.



కథాసందర్భనమున మధ్యమధ్య విరామమునకు చదువవలసిన,

# కొన్ని పద్యములు.

సీ॥ మాటిమాటికి నోటిమాటెగా యని జేయ్ మ
హాత్మగాంధికి జయ యనెడువారు
పని పాట లేకున్న ప్రతిరోజు సభలలో
గూడి చప్పట్లను కొట్టువారు
ఇతడు "ఝోరుగ లెక్చ"రిచ్చె నీతడువట్టి
చవటయంచు "రిమార్కు"సలుపువారు
షోకుగా రాట్టంపు చొక్కానొకటివేసి
"గ్లాస్గలు సిల్కులు" గట్టువారు
తే॥ గీ॥ బైట "నాన్కోపరేషను" మాటలాడి
లోన కానికాళ్ళను బట్టి యల్పులగువారు
అవుసరంబైనచో గాంధియనుచరులగు
మాయవారును గలరు దుర్మార్గులకట!

ఇంకను,

సీ॥ లోన గాంధిని నమ్మిపైసగాదని చెప్పి
బింకంబు చూపెడి పిరికివారు
ప్రజల మెప్పును గాంచఁ బైకేవిధో బల్కి
తప్పించుకొనుచుండు గొప్పవారు
అయ్యో బ్రిటిషు రాజ్యమంతరించిన దేశ
మల్లకల్లోలమా ననెడివారు
గాంధి యుద్యమమెంతొ ఘనమైనదేగాని
యాచరింపంగ లేమనెడివారు

తే॥ గీ॥ ఏడ్చుదాని మగడువచ్చునేని మనకు
కూడ రాకుండునేయని గోడమీది
పిల్లి వాటాన మెలగెడు వెఱ్ఱివారు
గలరు కొందరు గాంధియుగంబునందు॥

మరియు,

సీ॥ పూర్వపద్ధతి గాంధి బోధించునేగాని
వర్ణసంకరుడయ్యె పాపమేమి?
రాట్టంపుగుడ్డలు కట్టిరేగానియు
వేషబాసల మార్చివేయరేమి
త్రాగుడు మాన్పింప ధర్మమేగాని పం
చములతో స్నేహంబు సలుపుటేమి
పరరాజ్యమును మాన్పబాగుండునేగాని
పిల్లల చదువు మాన్పించుటేమి॥

తే॥ గీ॥ రాజకీయంబుగా గాంధి రాజెగాని
మతవిషయముల దెలుప బ్రాహ్మడుగాడు
హెచ్చుతగ్గులు గాంధిలో నిమిడియుండె
ననుచు కొందరు చాదస్తులందురహహ॥

గీ॥ మేము "కోఆపరేషను" గాము, మరియు
"నాన్ కోఆపరేషనుగాము" నడుమనూగు
లాడుచున్నారమిక గెల్పునోడు నెరిగి
నడుతుమనుచును మురిసెడు నరులు కొంద
రవనిగల రాత్మశక్తియే లవము లేక॥

శా॥ ఈ రైల్బండ్లను తంతితీగెలను వేయించె బ్రిటీష్ రాజ్యమే
ఘోరంబౌ నదులన్ని దాటుటకు మీకున్ వంతెనల్ గట్టె; నె

వ్వారీమేలొనరించి రింతవరకౌ? వ్వారింక సేయం గలా?
రీరాజ్యంబిటు లేకయున్న యెడమీ రేమౌదురో! యంచు నే
దూరాలోచన లేక స్వార్థపరుడెందున్ బల్కునేహ్యంబుగన్॥

సీ॥ బ్రాహ్మణోత్తములలో బ్రాహ్మణోత్తముడైన
వేద వేదాంగాది వేత్తయెవడు
ఋషిసత్తములలోన ఋషిసత్తముండైన
పూతచరిత్రుడౌ పుణ్యుడెవడు
పరమ భక్తులలోన పరమ భక్తుండైన
ప్రహ్లాదతుల్యుడౌ పరముడెవడు
అవతార పురుషులం దవతారపురుషుడై
దివ్యస్వరూపుడౌ దేవుడెవడు

తే॥ గీ॥ ఇందుగల డందు లేడను శేమిలేక
అన్నిట ప్రవీణుడై కీర్తిగొన్న వాడు
కృష్ణభగవానుడే జన్మ మెత్తినట్టి
కల్కి దేవుండు మనపాల గాంధి మూర్తి॥

NATIONAL ARCHIVES OF INDIA

# కలియుగప్రహ్లాద

(గాంధి మహాత్మ.)

కల్యాణి - రూపకము.

[ రామునిం భజించు మనసా-మోస్తరు ]

ప॥ దేశముఁ భజించు మనస ॥దే॥

అ॥ ఆశలను త్యజించు మనసా ॥దే॥
ధీమతుల నివాసము- భాసమాన దేశము.
రోసము కోసము లేశము ॥దే॥

1. మేటియైన భూమి ముమ్మాటికి మనభూమి
నాటికి యేనాటికి యీనాటికి పరభూమి ॥దేశ॥

2. పరమపావన దేశముఁ ఘనతిరయశోలలామముఁ
సురనదుల మహాక్షేత్రముఁ భూసురుల పుణ్యదేశముఁ।
మరుపా - నెరుపా - చెరుపా ॥దే॥

శ్రీరాగము - రూపకము.

[ శ్రీ జానకి మముగావుము - మోస్తరు ]

శ్రీ భారతభువిగావుము స్వేచ్ఛనిమ్ము శ్రీరామ ॥శ్రీ॥
మాభాగ్యంబీవే మహాత్మమాకు గాంధివైతివయ్య ॥శ్రీ॥
మాభువి పుణ్యవేశంబున నీ భుజములపై బడియెను
భూ భరమిక నేరీతిగ మోయుదువో గాంధిమూర్తీ ॥శ్రీ॥
ముల్లోకంబులకెల్లఁ తల్లివి తండ్రివి యగుచుఁ
నెల్లప్రాణులకు సుఖమిడి నెల్లరేకమా విధంబు
కల్లోలములెం దొల్లక ఘనశాంతము శాంతమనుచు
తొల్లిటి ముని, ప్రహ్లాదుని ద్రోవఁదగ బ్రోవఁదగు ॥శ్రీ॥

తోడి - ఆది.

[ననుగన్నతల్లి యోనలువరాణి - మోస్తరు.]

మమ్ముగన్నతల్లి యోమాతృభూమి ॥ మ॥
మమ్మేలి రక్షించు మాభరతభూమి ॥ మ ॥
మదినినునిల్పెదమో మహితభూమి
మాపాలికల్పంబ మాపైడిభూమి ॥ మ ॥
దయతోనీలోమమ్ము దగనిల్పుకోవే
శ్రీ పుండరీకాక్షు చిత్తాబ్జసూర్య ॥ మ ॥

శా॥ ఎందుఁ లేనిపవిత్ర జీవనదులిందే కాలముఁ బారగా
నందందుఁ దనరారు బచ్చికబయళ్లానందముఁ దోప, పూ
వుందోటల్ వనముల్ మహాటవులు విస్ఫూర్తిఁ విడంబింప, చే
వఁ దర్పంబుయశంబుగల్గు తనయుల్ ప్రాపీణ్యతఁ గూర్ప, నా
నందాబ్ధిఁ గడునోలలాడునవనీనారీ శిరోరత్నమీ
హిందూమాత ప్రపూర్ణవత్సలత మమ్మేలంగ ధ్యానించెదఁ॥

లోకమాన్య బాలగంగాధర తిలకు.

మ॥ మహరాష్ట్రంబున సింగమోయనగ జన్మంబెత్తి రారాజు మిం
చు హొయల్ గల్గి స్వదేశమాత బడు సంతోషంబుమాన్పంగ బల్
మహిమ ప్రజ్ఞలతో జనించిన తిలక్ మాన్యుండు గంగాధరుఁ
సహజంబైన ప్రతాపమూర్తిని సదా స్వాంతంబులో నిల్పెదఁ॥

మలయమారుతము- చతురస్రగతి.

[దేవదేవనీసేవజేయనడతెంచునయా లక్ష్మి రుక్మిణి-అనుమోస్తరు]

దేవదేవ శ్రీ లోకమాన్యనము- బ్రోవుమయా దివ్యపూరుష॥ దే॥
నీవెదిక్కు-భరతపుత్రులెల్లరు-నిన్నెనిత్యము నమ్మినారయ్య॥ దే॥
౧ నీమహారాజబిరుదము జగముననీకెతగు నాయకా
నీమహాత్మ్యమెన్నతరమొకో- నిఖిలసురులకైనగాని॥ దే॥

౨ పూర్వపుణ్యమున గలిగినావుమా- భూమిలోన తండ్రి
సర్వమానవుల సమముగ జూచిన స్వామిమాతండ్రి॥ దే॥

3 పుట్టువాడిగను దాస్యబంధముల మట్టినావుధీర
దిట్టమా స్వరాజ్యకాంతు దెలిపినధీ శాలిశూర॥ దే॥

౪ కల్కి-దేవశ్రీగంగాధర- జ్ఞానమూర్తివౌరా
చిల్కుమీదయారసంబు నిదెయాశించినాముపీరా॥ దే॥

ఉ॥ ఎవ్వనినామ మాంగ్లజనులెల్లరు "బూది" విధాన నెంతురో
యెవ్వని లోకమాన్యుడని యెల్లజనంబులు బూజసేతురో
యెవ్వని రక్తమందు ప్రవహించునొ ధీర శివాజి తేజమిం
కెవ్వడు చక్రవర్తియయి యెల్లజగంబుల నేల జాలునో
యవ్వరమూర్తి శ్రీతిలకు నంజలిమోడ్చి నమస్కరించెదన్॥

## * గాంధి మహాత్మ *

సారంగ - మిశ్రగతి.

[భూమరేంద్రా నేమమూ - విదర్భ - శానులకందరికీ॥ మో త్తరు]

శ్రీమహాత్మబ్రోవుమా - మునీంద్రా - మాయనవిటి వినుమ॥
నీమహాత్మ్యమెరుగ నెవరిశక్యంబు మా
స్వామి శాంతమూర్తినరవరగాంధీ॥ శ్రీ॥

౧ భరతావనికీవు ప్రాణంబునొసగి పరువునిల్పినావు
ధరణికెల్ల నహింస ధర్మమంటివీవు
పరరాజదాస్యము బాపితివౌధీర॥ శ్రీ॥

౨ సుగుణశక్తిచేత జగమునందు సుప్రసిద్ధయుసుండవు
పగతురచేనైన భక్తిగాంచువాడ
నిన్నెనమ్మితిమి నీకన్న వేరెవరు॥ శ్రీ॥

ఉ॥ ఎవ్వని శాంతిమూర్తియని యెల్లరనారతమున్ భజింతురో
యెవ్వడధర్మమార్గమున నించుకయేనియు గాలుపెట్టడో
యెవ్వడు లోకమంతట నహింసయె యుత్తమమంచు జాటెనో
యవ్వరమూర్తి గాంధిఋషి కంజలిమోడ్చి నమస్కరించెదన్॥

ఉ॥ కత్తులులేవు శూలమును గాండివముల్ మొదలే హుళక్కి, నో
రెత్తి ప్రచండవాక్పటిమ నేనియుజాటడు, వైరిమీద దం
డెత్తగ సేనలేదు, బలహీనము కాయము కోపతాపముల్
బొత్తుగసున్న, అట్టిఘనమూర్తి మనోబలశాలిగాంధిఁ జే
యెత్తినమస్కరించి స్మరియించెదనెప్డు స్వరాజ్యసిద్ధికిన్॥

కీర్తన.

[జగదీశుమాయలను-మోస్తరు]

ఎవ్వారికితరంబౌను మనగాంధిమాని మహిమంబెన్నుటకునిల॥ నెవ్వా॥
శాంతమునకునిల్లు। స్వాతంత్ర్యమున వెల్లు
సంతోషముల్ గూర్చు। జ్ఞానంబుగల్గించు॥ నెవ్వా॥
ఆయన ప్రాక్కుచ్చుమాత్రముననే జరుగు। హైందవమందేవనుల్
శ్రీవిష్ణుస్వరూపుడౌ మహాత్మాగాంధి। వర్ణించుటకునిల
నెవ్వారికి తరంబౌనా॥

ఆర్యులారా,

ప్రపంచమునందు మాతృప్రేమకు మించినప్రేమ మరియొకటి లేదు. పిపీలికాది బ్రహ్మపర్యంతము సర్వప్రాణికోటికిని, అనగా చీమ, దోమ మొదలుకొని మృగ పక్షిజాతులన్నింటియందును, ఉన్నతముగు నరజాతియందును ఈమాతృప్రేమ యత్యద్భుతముగా నేర్పడియుండి సృష్టివైచిత్ర్యమును వెల్లడించును. అట్టియెడ ప్రజలెల్లరకు నేకమాతయగు తమ జన్మదేశమునెడల ప్రేమ సహజముగానుండును. తనజన్మభూమిని ప్రేమింపలేనివాడు వ్యర్థుడు. ప్రేమింప నొల్లనివాడు తుచ్ఛుడు- దుర్మార్గుడు. రాక్షసాధముడు.

కీర్తన.

హిం. తోడి - ఆది.

ప॥ ఛఛా! యెవడురావాడు దే। శముదలంపడెవ్వాడు॥ ఛఛా॥
అ॥ ఛిఛీ! యెవడు తనమాతృపాదముల్ శిరంబుపయిదాల్పడు
నుతిసల్పడు॥ ఛఛా॥

౧. పరులపాదములబట్టి తమ। ప్రఖ్యాతినవలకు నెట్టి
స్వజనుల పెడచెవిఁబెట్టి దేశ। భక్తులగని తెగదిట్టి॥ చఛా॥
౨. మితవాదులమని రేగి తమ। కతి తెలివని విఱ్ఱవీగి
అతిగా ప్రభువులకడ కేగి మా।యబిరుదములనులాగి ॥చఛా॥
3. మరిబ్రాహ్మణేతరులమంచు ఘనమంత్రిపదవులాశించి
నరులందరిమాటలమించి శా।సనములసేయుదుమంచు॥ చఛా

సీ॥ దేశమునబుట్టి తమదేశనాశనంబు
గోరువారును, త్యాగులదూరువారు,
కల్లు సారాయి పాటలఘనము జేసి
పదవులాసించువారును, భరతమాత
కడుపుచెడబుట్టి రయ్యయో కాలమహిమ॥

అందు మనమెల్లరమును జన్మించిన యీ హిందూదేశము, ఈ భరతభూమి, మహాపుణ్యభూమియై యున్నది. మనదేశమునందు గల గంగాది మహాపుణ్యనదులును, హిమాలయాది మేటిపర్వతములును, కాశీరామేశ్వరాది పుణ్యక్షేత్రములును ప్రపంచమునం దెచ్చటను లేవు. మనదేశమునకున్న వైశాల్యమును, మనదేశమునకున్న ఫలసస్యసమృద్ధియు, మనదేశమునకున్న వజ్రవైడూర్యమాణిక్యాది సకల సౌభాగ్యములున్ను, మనదేశమునకున్న మహిమ ప్రజ్ఞాతిశయములున్ను, మరి యెచ్చటను ఎవరికీ లేవు. అట్టి మనదేశముయొక్క ఘనచారిత్ర మెట్టిదనిన,

సీ॥ శ్రీరామ కృష్ణావతారపూర్ణులగాంచి
పావనంబైనదీ భరతమాత
పాంచాల వీరులౌ పంచపాండవులచే
వాసిగాంచినది యీ భరతమాత
సావిత్రి, సీత, పాంచాలి మున్నగు పతి
వ్రతలచే ఘనమైన భరతమాత

గంగా ప్రవాహాది ఘననదీస్నాన సం
పదచే పవిత్రమా భరతమాత
తే. గీ॥ ముప్పదియు మూడు కోట్లకు పుట్టినిల్లు
సకల ప్రజ్ఞలకిరువైన శౌర్యమాత
పాడిపంటల దులదూగు భాగ్యశాలి
పరమపావని మనభూమి భరతమాత॥

అట్టి శ్రీభరతదేశమునందున బుట్టిన యో బిడ్డలారా, యో పుణ్యులారా, యో మాన్యులారా, మీయందరికిని యేకమాతయగు భరతమాతకు నేడెట్టి స్థితిసంభవించినదోయించుక తలయెత్తి చూచు కొనుడు.

సీ॥ సకల సంపదలు నాశనమై తుదకు సీమ
గుడ్డనే దెబ్బిచ్చి కొనగవలసె
మనము పుట్టిన భూమి మనకు దున్నుకొనంగ
పరరాజు నాజ్ఞను బడయవలసె
మన కొండగుట్టలు మన బీళ్ళు నడవులు
ధనమిచ్చికొని వాడుకొనగవలసె
దేవుడిచ్చిన నోరు తెరచి మాట్లాడంగ
ప్రభువు శిక్షకు భయపడగవలసె
తే. గీ॥ ఉప్పునకుగూడ పన్నిచ్చుచుండవలసె
గుండుసూదులు, "పెన్సిళ్ళు"గూడ నితర
దేశములనుండి తెప్పించి తీరవలసె;
కటకటా దేశదౌర్భాగ్య మిటులనుండె॥

ఈ విధి యధోగతిపాలై ఇంగ్లీషువారి పరిపాలనముక్రింద భరతమాత యింకను ఏరీతి గుందుచున్నదనిన,

భ. మా॥

కీర్తన,

జంఝూటి—రూపకము.

[కటకటా నాయదృష్టమెటుల మారినదో-మోస్తరు]

భళి భళీ నాఘనం బెటుల నశించినదో
కళకాంతులన్ని బాసి చిక్కులనుజిక్కితి॥ భ॥
పుత్రులకు నీచదాస్య బుద్ధిపట్టువడెఁ
ధాత్రిఁ స్వతంత్ర మనుమాటె దగ్ధమయ్యెను! భళీ॥
వరసుతుల పరాక్రమమె తెలియకుబోయెనో
పరరాజుల పాలబడితి పరువుబోయెను॥ భళీ॥

శా॥ నావైభోగము నామహావిభవముఁ నాదౌ మహాత్మ్యంబునుఁ
నావీరత్వము నాపవిత్రతయు, ఆనాడున్న నాబిడ్డలుఁ
నావిద్యాధనముఁ, నాం తపోఫలము, పుణ్యంబుఁ యశోభాగ్యమి
ప్డేవెట్లయ్యెనో! దీననైతినకటా! యింగ్లీషు రాజ్యంబునఁ॥

సీ॥ ఒకపూటచారెడే యున్నగంజిని దాగి
శుష్కించుచున్న నాసుతులజూచి
నాగర్భమునబుట్టి నాయాస్తి ననుభవిం
చగహక్కు లేని నందనులజూచి
జగదేకవీరుల సంతతికిఁ బుట్టి
దాస్యమోర్చెడు ననాథలనుజూచి
కాలుసేతులు నోరుకదిలించుటకుని నోచు
కొనని నాదౌర్భాగ్యజనులజూచి
తే॥ గీ॥ పరప్రభువు దాస్యమును సేయు భరతసుతుల
నందరినిజూచి, ధైర్యసాహసములన్ని

గోలుపోయియు గొల్లునగోలబెట్టు
సుతులజూచియు నేనెట్లుబ్రతుకుదాన॥

పోనీ యెట్లో యొకరీతి నాసుతులు నాలోనుండెదరనిన,—

సీ॥ నాలోకమాన్యుండు నను బాసి యెన్నేండ్లొ
చెరసాలలో నివసింపవలసె
నామహాత్ముడుగాంధి నను బాసి దక్షిణా
ఫ్రికకేగి పలుబాములకును జిక్కె
నాధీరలజపతి యీధారుణిని వీడి
పరభూములకు జేరవలసివచ్చె
నాబెబ్బులులజంట నాషౌకతాలీ మ
హమ్మదాలీల్ చెరయందెగలరు

తే॥ గీ॥ నాదుప్రియపుత్రు డరవింద నన్ను బాసి
యడవులను జేరె; నయ్యయో! యన్యులింక
నెందరో దిక్కు లేకుండ నుందుచుండి
రక్కటా! దైవమా! బ్రోవుమయ్య వేగ॥

తోహార

అనిదుఃఖించుచు భారతజనని యవనికారిగె దీనతను
కనుగొనిగాంధిమహాత్ముడాతుఃణమెగదలివచ్చె తీవ్రతను
మాతృభూమిబదునగచాట్లకు నెమ్మనమునచాలతపించి
పుత్రుండగుశ్రీగాంధిమాని సమ్మోదమున నిట్లువచించె॥

గాంధి—

పూరికళ్యాణి - రూపకము

శోకింపకుమాజననీ శూరులు నీతనయులుండ॥ శో॥
౧ బానిసత్వ బంధంబుల బాధనుమదిదలచకమ్మ
పూనుకొనిరిత్తనయులు నీపుణ్యమింక స్వేచ్ఛగలుగు॥ శో॥

౨ “పరులపంచలనుజేరరు పరుల పాదములబట్టరు
పరమపావనీ నీదగు పాదభక్తిమదివీడరు॥ శో॥
3 హిందుజనులు పందలనుచు డెగడమునను గుందెదేమొ
ముందునీకు శుభములొసగ నానందమూర్తులిందరుండ॥ శో॥”

శా॥ శోకింపన్ వలదమ్మ నీతనయునన్ జూడంగదే, యింతగా
మాకై గుందుటపాడిగాదు వినుమమ్మా మాదుప్రాణంబులే
నీకై గాక మరేమి సేయుటకు? మన్నింపంగదోయమ్మ నీ
కీకష్టంబులు గల్లజూచుచును మేమిన్నాళ్లునున్నందుకై॥

వ॥ అప్పుడు అపరిమితానందమానసయై భరతమాత పుత్రు
దెసజూచి, ఓతనయా!

భరతమాత—

తే॥ గీ॥ మనుటకష్టమై కొనప్రాణమునను బ్రతుకు
రోగి సంజీవినొక్కింత త్రాగి బ్రతుకు
విధముగా నీదురాక నావెడలుచున్న
ఆత్మగౌరవమును ప్రాణమూపెతనయ॥

పుత్రా, దక్షిణాఫ్రికా మొదలైనచోట్ల నీసోదరుల యిక్కట్లీడేర్చి వచ్చినందుకై చాల సంతోషించితి. ఇంక నీస్వదేశముననున్న ముప్పదిమూడుకోట్ల భారతీయ సోదరుల దాశ్యవిముక్తికేదేని దారి విచారించి నాకు ముదముగూర్పుము,

అనిపలికిన భరతదేవికి గాంధిమహాత్ముడు- తల్లీ నీయనుగ్రహమున్నచో నేనాపనికే పూనుకొనియుంటిని. ఇంక విచారించవలసిన మార్గము వేరుగాలేదు, మనసాంప్రదాయమున కనుకూలించునదియు ప్రహ్లాదమానిందుడవలంబించినట్టియు, దివ్యమైన సత్యాగ్రహవ్రతమే మనకు ముక్తిదాయకము. ఆవ్రతమెట్టిదనిన—

గాంధి—

ధన్యాసి - ఆది.

[అజనందన వినుమా, మెాస్తరు]

భరతాంబరో వినుమా మదిగనుమా॥

హరిభక్తిపరుడు వరపురుషగురుడు।పరమమానివరుడు ప్రహ్లాదుడు॥భ॥

ఎపుడుపరమేశు జపియించుచు స।త్కృపనుగాంచి శ్రీహరీహరీయని

యపరిమిత ఘోరకష్టంబు న। ప్డపుడె పారదోలుచుఁ కనకక

శ్యపుని గర్వమెల్ల నాశనముగాఁ। అపుడుక్రు స్తంభమున నరహరి

కృపగనుగొను దివ్యపూర్ణమార్గముపకృతి సేయగలదు వేరొకదా

రెపుడు పనికిరాదు। భూమికిది విపరీతముగాదు దీనగ

లపట్టు వేరలేదు। పుడమిలో జనులందరునాదు। సత్యాగ్ర

హాపథమువీడరాదు; ప్రహ్లాదుని।నపు డేవిధికృపఁగనెమనన్లెం.

యిపుడు బ్రోచునృహరి, రాజ్యము మనవశముగుఁ

శుభములగుఁ మనకుఁ భర॥

సీ॥ మదకరీంద్రింబులు పదములచేఁ దన్ని

మర్ధించి మర్ధించి మట్టునాడు

ఘోరసర్పంబుల క్రోధాగ్నిజ్వాలలఁ

బడియాహుతిగ జేయబడెడునాడు

భీకరాకారగంభీర భూతంబుల

టక్కరిచేష్టలఁ జిక్కునాడు

కొంటెరక్కసిమూక గొడ్డండ్లజేబూని

పరపర కరంబునరుకునాడు

తే॥ గీ॥ భానుడు సహస్రకిరణాస్త్ర పాణియగుచు

కారుమబ్బులకంపించు కరణిదోప

రామనామ తారకమంత్రరసముద్రావి
పెనువిపత్తులలోనుండి స్వేచ్ఛవెడలి
నట్టిప్రహ్లాదు సత్యాగ్రహవ్రతంబె
రాజమార్గంబు హైందవనైజమునకు॥

ఈ మహాచరిత్రరహస్యంబు లెట్టివనిన.

సీ॥ వైరివట్లను ద్వేషభావంబువలదన్న
న్యాయంబుదెలుపు సత్యాగ్రహంబు
ప్రాణమేగినను దౌర్జన్యంబువలదంచు
నాదరించెడును సత్యాగ్రహంబు
కష్టంబులెన్నైన నిష్టంబుతోసైచు
నాత్మశక్తినిడు సత్యాగ్రహంబు
ప్రతికూలమభివృద్ధి పరచుకొలంది తా
నభివృద్ధిగాంచు సత్యాగ్రహంబు

ధర్మసమరంబుబోలు సత్యాగ్రహంబు
ఆయుధములంటబోదు సత్యాగ్రహంబు
అపజయమునొంద దెపుడుసత్యాగ్రహంబు
అట్టిసత్యాగ్రహమె దిక్కు హైందవులకు॥

తోహర.

పరాత్పరుని గనుచరితములలో సత్యాగ్రహవ్రతమే మొదటిది
సరాసరిగ స్వర్గముజేరగ దౌర్జన్యరహితమే రెండవది॥
ఈరెండుండిన పిదప నితరములేవేనియులాభించు
దూరదృష్టిగల మానవులెల్లరు బోధు వేరొకటి యోచించు॥

ఇట్టి పవిత్రవంతమైన నటువంటి.

చ॥ వ్రతమెవడాచరించినను వానికివైరికి నాత్మశుద్ధి సం
తతపరిశుభ్రజీవనము దాస్యవిముక్తి స్వరాజ్యసిద్ధి య
త్యతులితశీఘ్రకాలమున నబ్బెడు నాత్మబలం బభివృద్ధియౌ నహం
కృతినశియించు మోక్షమును గెల్తురునిశ్చయమమ్మ మాతరో॥

ఇట్లు ప్రవచించిన గాంధి మహాత్ముని వచనంబులకు డెందము
నందానంద మొంది భరతమాత,—

నాదనామక్రియ - ఆది.

తరియించెను నాజన్మమింక తరియించెను॥ త॥
పరమాత్ముని గాంధి మహాత్ముని గంటి॥ త॥
సదా శాంతమూర్తి శ్రీమహాత్ముని హృదయంబు శశాంకర
హితమగు పూజ్యుని చిదానందమూర్తి శ్రీ పాండురీకవరద
స్వరూపుని గంటి॥ తరి॥

తోహర.

ఈవిధిసత్యాగ్రహవ్రత మిలలోనెల్లరకును బోధించి
పావనుడగు శ్రీగాంధి మహాత్ముడు భారతభువి రక్షించు॥
అంతనె దేశమునందెల్లెడలను వ్యాపించినదీవ్రతము
సంతసంబునను జనులెల్లరు రాసాగిరి ముందుకు తక్షణము॥

ఆసమయంబున దేశస్థితి యెట్లున్నదనిన,

సీ॥ జనులెల్ల "వద్దువద్దని మొత్తుకొనుచుండ
కాలతు చట్టమేర్పడియె పుడమి
కాలతు చట్టంబు రావణాసురు రాజ్య
మును జ్ఞప్తి దెచ్చుశాసనము మనకు;

మరియు,

జర్మనీ యుద్ధంబు జయమొంద మనకున్న
ధనబలంబుల నూడ్చుకొనియె ప్రభువు;
దేశమీ భారమాధిక్యమై పీడింప
భుగభుగమని మండి పొగులుచుండె,

గీ॥ ఇదివరకె కాళ్ళుజేతులు గదియగట్టి
నోరుబంధించి యొకమూలపార వేసి
యంతటను తృప్తిజెందక నన్నివిధుల
ప్రజలచంపుకు తిను ప్రభుత్వంబువారి
చర్యలనురాధముల ఘోరచర్యలయ్యె॥

ఈవిధి పెక్కుకష్టములకు లోనయి గుందుచు భారతదేశము ఆసేతు హిమాచలపర్యంతము ఎల్లున్నదనిన—

లోహార

ఎచ్చటజూచిన హరితాళంబులు పెచ్చుపెరుగుచుండ
విచ్చలవిడిగా జనులు సభలలో ముచ్చటించుకొను చుండ॥
దేశమంతట గాంధిదెల్పు సందేశమువ్యాపించె
దేశమాత గడుసంతోషాబ్ధిని దేలి చాలహర్షించె॥

ఇట్లు గాంధిమహాత్ముని యుపదేశానుసారముగ ప్రజలెల్లరు సత్యాగ్రహాపవిత్ర నమ్మోహనాస్త్రమును సంధించి దుష్టరాజ్యంబుపైకి గదియు సానమయంబున—

తే॥ గీ॥ భరతరాష్ట్రంబులందు ప్రపవిత్రమగుచు
ధైర్యశౌర్య పరాక్రమదర్పములను
దేజరిల్లెడు పాంచాల దేశమందు
సంభవించెను విపరీతచర్యలకట॥

మంజరి.

ఘనవీరులు పాంచాలపుత్రులలల గాంధిమంత్రిమేజపియించి
అనర్థకంబగు దాస్యపాశముల నాహుతిసేయగ నుంకించి॥
డయ్యరోడ్వాయరులనుదొరలచట తటస్థమైరియధికారుల్
కయ్యమునకు కాల్ద్రివ్వి భూజనుల కాల్చుకు దినుచుండిరివారల్॥

తే॥ గీ॥ "డయరు" సైన్యాధిపతియు, "నోడ్వాయరు" రాష్ట్ర
మెల్ల నేలుగవర్నరు నిరువురచటి
ఖలులు మారీచకుంభకర్ణులో యనంగ
కనకకసిపుడు కనకాక్షులను విధాన
దాపరించిరి మనదరిద్రింబువలన॥

వారు—

తే॥ గీ॥ యుద్ధఋణము వసూలుజేయుటకు పెక్కు
దుర్నయములను గావించి దుండగములు
జేయ, హిందువులు మహమ్మదీయులెల్ల
శేకమై సైపలేక యుద్రేకులైరి॥

అట్టిసందర్భమందు శ్రీరామనవమి యుత్సవముతటస్థించుటయు, పాంచాలదేశమునందు హిందువులును, మహమ్మదీయులును మతభేదం బుల పాటింపక క్షీరనీరములవలె గలసిమెలసి యామహాత్సవము నందానందించుచు వారేవిధిగా ధ్యానించుచున్నారనిన—

నాదనామక్రియ - చాపుతాళము.

["శ్రీరామ నామం మరువాం మరువాం" వలె]

శ్రీగాంధినామాం మరువాం మరువాం
సిద్ధముజైలుకు వెరువాం వెరువాం॥
కూడిభారతమాత గొలుతాం గొలుతాం
భూదేవిగుణములు దలుతాం దలుతాం॥

దేశచరిత చెవుల విందాం విందాం
వేరేకథలు చెవుల మందాం మందాం॥ శ్రీ॥

దేశభక్తులుమాకు సారాం సారాం
దేశద్రోహులుమాకు దూరాం దూరాం
మాగాంధినేమేము నమ్మేం నమ్మేం
మరియితరులమేము నమ్మాం నమ్మాం॥ శ్రీ॥
భరతమాతనెపుడు మరువాం మరువాం
ప్రభువులశిక్షకు వెరువాం వెరువాం॥
అవనీజననిసేవ మానాం మానాం
మరియొకజోలంటే మానాం మానాం॥

స్వారాజ్యప్రాప్తిని కందాం కందాం
స్వాతంత్ర్యమున మనముందాం ముందాం॥ శ్రీ॥

మంజరి.

మించిన కోలాహలమున జనులిటు మేనుమరచియుండగ
గాంచినడయురోడ్వ్యయరులకప్పుడె కండ్లుగుట్టి తెగమండగ।
సైనికశాసన మనులున బెట్టియు జనులను నిర్బంధించి
మానవులుండెడి దేశములందెటలేని పనులగావించి॥

తే॥ గీ॥ సత్యపాలు కిచ్లూ అనుశౌర్యసుతులు
నాయకులె యల్లరుల కారణంబటంచు
వారిపై నేరమును మోపి బట్టుకొనిరి,
శాంతముగనున్న జనుల రోషంబుహెచ్చె।

అంత జనులందరు నాయకద్వయమునకై పరతపించుచువెదుక నారంభించి యేవిధి నున్నారనిన—

రామా రామా రామాకలియుగరామా గాంధీనామా రా॥ రా॥
సత్యపాలు కిచ్లూ నాయకుల జాడదెలిపి గదుసంతసమిడవే।రా।

1. వీరులు శూరులు బెబ్బులిపిల్లలు వీరపురుమా వీరనాయకులు
యూరిలోపల లేరు జూడనేమైరో యేమో తెలియదు
రామా॥ రామా॥
2. కూర్రులగుచు కడు ఘోరకష్టముల మా ప్రభువులుమము
మలమల మాడ్తురు
భారము దేవా భరియింపగలేమో రమేశ్వరాగావవె॥మమ్మ
॥రామా రామా॥
3. నడిరేయిని యేనరుడికి తెలియక పడివడివీరుల నడిపించిరయో
- ఇడుములబెట్టిరో యేమియొనర్చిరోకడ జేర్చిరో యేకర్మమొ,
యేమొ॥ రామా॥

ఇట్లు అమృతసర నగరంబున నాయకులకై వెదుకుచు జనుచున్న జనంబుల రైలుస్టేషను వంతెనదగ్గర ఆటంకపరచి, వారి నావేశులం జేసి వారిపై నగ్నివర్షంబు గురిపించి, అనేకుల నకారణంబుగ నాహుతి జేయుటయు, నంత డయరాసురుండు రంగమున ప్రవేశించి సైనికశాసనమను రాక్షసాస్త్రమును ప్రవేశబెట్టి ఆశాసనానుసారముగా సభలు, ఉత్సవములు, ఊరేగింపులు వగయిరా నలుగురికన్న యెక్కువమంది గల సమావేశములు చట్టవిరుద్ధములని చాటించిరి. ఆసమయమున,—

తోహర.

1. బొంబాయ్ నగరములోపల గాంధి ముని వినినాడీ వార్త
సంబరమున తా సాగినాడు పంజాబుజనుల నోదార్ప॥
2. రైలులోన కూర్చొనియుండగ పోరాదనినా రధికారుల్,
"వలపోను నాకేమియడ్డు నేనేగెద"నని మహాత్మారుల్
3. ఆ మహాత్ముని క్రిందికి లాగగ ననుచితమని యెంచి
ధూమశకట మరిగినది యామహాత్ముని పెట్టమాత్రి మటనుంచి॥

ఆసమయంబున పాంచాల దేశంబున నుద్రేకులైయున్న జనులు, మహాత్ముని నిర్బంధవార్త విని యమితోద్రేకులై గత్యంతరమేమియు దోచక సంగతిసందర్భముల విచారించుటకై లాలాకన్హాలాల్ అను మహానీయుని అధ్యక్షతక్రింద జలియన్‌వాలా తోటలో నొక మహాసభ గావించుచుండ,

తే. గీ॥ క్రూరడయరాసురుండటఁ జేరవచ్చి
ఎవరురా వీరునాయాజ్ఞనవలద్రోసి
సభనుగావించు వారు లక్ష్యంబులేక
యనుచు ముట్టడివేసి సైన్యంబుతోడ॥

తోహర.

పెటపెటమని నిముసంబులోపల పేల్చి వేసెసభికులను
కటకటవందలువేలు మడసి స్వర్గమునకు బోయిరి ధీరతను॥

ఆపవిత్రస్థలంబున గూలినవారిలో మదనమోహన్ అను 13 యేండ్లబాలుడు భరతమాత నుద్దేశించి

తే॥ గీ॥ పుడమి నీగర్భమందున బుట్టనాది
చేతులారంగ నీ సేవసేయుటకును
కోర్కెగలదో భరతమాత కూలిపోతి
నీ యకాలపున్ మృత్యువు జేయిజిక్కి
ఇదియె నాసేవ ప్రాణంబులిత్తుగొనుమ॥

అని ప్రాణములు విడుచుచున్నాడు.

ఉత్తమసింగను మరియొక మహానీయుని యెడమకాలు మోకాలివరకు తెగిపడి పోగా నాతడు తన తెగిపోయిన పాదమునుద్దేశించి,—

తే॥గీ॥ దాస్యపాశంబు లనెడిబంధములదగిలి
స్వేచ్ఛగాసంచరింపంగ వీలులేక
నూగులాడెడు పాదమాయూడిపోయి

బంధములదెంచుకొని బైటపడితివమ్మ
ఇంకమాకాదరశ లభించు టెపుడొదేవ॥
(అనిమూర్ఛిల్లుచున్నాడు.)

మంగళ్ సింగు అనువతనికి ఎడమచేయి తెగి పడిపోగా నాతడు భరతమాత నుద్దేశించి

తే॥ గీ॥ నిదురలేచిన దాదిగానీకునాదు
హస్తములురెండుజోడ్చి జోహారులిడని
దినములేదిప్పుడొక చేయి తెగిరెనింక
హస్తములు జోడ్చినిను మ్రొక్కనాశలేదు
తల్లి భారతమాతర్నీ దలతుమదిని॥

(అని మూర్ఛిల్లుచున్నాడు,) ఇట్లు మాతృదేశముకొరకై తమ ప్రాణంబు లర్పించిన మహాశూరులను వీరస్వర్గంబునకు గొంపోవుటకయి పార్వతీ పరమేశ్వరు లరుదెంచి, వీరినందరి నుద్దేశించి పరమేశ్వరుడు.—

తే॥ గీ॥ ధర్మమునునిల్ప ప్రాణముల్ ధారవోయు
వారు, ధర్మయుద్ధంబునర్ బడినశించు
వారు, జన్మహక్కులకయి పోరుజేసి
జచ్చువారును, మాతృదేశంబుకొరకు
కూలువారును, కాలునిపాలబడరు
స్వయముగా బిల్తురండు మాసన్నిధికిని॥

అప్పుడు పరమేశ్వరి యేమనుచున్నదనిన.—

మరియు,—

తే॥ గీ॥ మాతృదేశాభిమానంబు మానసముల
వెలయధీరులై ప్రాణముల్ విడిచినట్టి

యీపవిదేశంబు శాశ్వతమావవికాస్తి
గాంధి పుణ్యస్థలంబయి గాలిగాత॥

ఇట్లుదీవించి భారతీయ స్త్రీ పురుషుల నుద్దేశించి పార్వతీదేవి యేమనుచున్నదనిన—

తే॥ గీ॥ దేశసేవాదురంధరోద్రేకులగుచు
ప్రాణములధారవోసి స్వర్గస్థులైన
జనులు మీకెల్ల మార్గదర్శకులువీరు
లెందుభారతీయులు మేలుకొందువేగ॥

అని మృతులైనవారిని పుష్పవాహనమునం దిడుకొని యంతర్ధానమగుచున్నారు.—

తోహర.

ఈవిధి జనులందరి గడునేడిపించి యోడయరు
ద్రావెను పంజాబ్ జనులరక్తమును దానవాధముండవుర॥
మానవులను చీమలదోమలమాడ్కి మట్టినాడు
మానంబూడ్చియు స్త్రీపురుషుల నవమానపరచినాడు॥

కళ్యాణి - ఆదిం

"కనులనీరుగారునుగా కరుణలేకయా డయ్యరొనర్చిన వధవినిన॥క॥
రావణుమించిన కూరిరాక్షసుకు - రాణివాసములు చెరచెనుగా
మానభంగమొనర్చి నూనపరచిన మనుజులలెక్క లేదుగదా॥ క॥
జలియన్ వాలాబాగున జచ్చిన జనములెక్కలేదుగదా
అబలులు బాలకులెందరీల్గిరో అసలే తెలియదుగా॥ కనుల॥
జానెడుసందునపొట్టమీద వరమానవులందరి ప్రాకించిరిగా
కోరినపనులను సేయకున్నచో కొరడాలనుగొట్టిరిగా॥ కనుల॥
మిడిమిడియెండల నడుగులనిడుడవి బడిపిల్లల తెగబాదెనుగా
ఒడలుతెలియక యెన్నిజేసెనో మిడిమేళపుటా తులువ॥క॥"

సీ॥ చేతులెట్లాడనో స్త్రీలవస్త్రములొల్చి
చెప్పరానిపనుల జేసినారు
గుహ్యరంధ్రమునందు కుర్యోయనగ కర్ర
జొప్పించి చోద్యంబు జూచినారు
ఆరేండ్లబాలుడే యాలంబునమకట్టె
ననుచు ద్వీపాంతరమంపినారు
యుత్సాహభరితులౌ యువకులెందరినో మ
రల కోలుకొనకుండ సలిపినారు

తే॥ గీ॥ కొడుకులరణంబుకంపని గోబసింగు
వంటి తండ్రులెందరిను చెప్పంగరాని
యిడుమలనుబెట్టి రిటువంటివెన్నొగలవు
తలచుకొనునెడ గుండెబ్రద్దలయిపోదె॥

సీ॥ పెండ్లియూరేగింపు విప్లవకారణం
బనిబట్టి చెదరగొట్టినదియొకటి
ఆలయంబునకేగు ధ్యానపరులబట్టి
పొట్టపై ప్రాకించి గొట్టుటొకటి
దొడ్డభక్తిని మసీదుల నమాదునుసేయు
తురకలగడ్డముల్ పెరుకుటొకటి
కనికర మించుకైనను లేక పసిపాప
లను స్త్రీలనవలీల దునుముటొకటి

తే॥ గీ॥ చదువుకొను చిన్నిపాపలు జచ్చునట్లు
మండుటెండలో పదియూరుమైళ్లు ప్రతిది
నంబునడిపించుటొకటి, రాజ్యంబువారి
పేరుప్రఖ్యాతులకు భంగకారణములు॥

తే॥ గీ॥ ధగ్గులను పచ్చిదొంగలు దయనుమాలి
గొంతులకు తడిగుడ్డలుచుట్టి గోసిరంచు

జెప్పుకొందు, రాఘనులు దాక్షిణ్యమించు
కేనిలేకుండ వేళ్ళకు నూనెగుడ్డ
లంటజుట్టి కాల్చిరనుచువింటి మిట్టి
వుండెనేమొ, యీపంజాబు దుండగముల
వినికనిమెరుంగ మక్కటా పృథ్వినెపుడు॥

ఈవిధివిపరీతచర్య లనుభవించిన పంజాబుదేశచారిత్ర భారతదేశమెల్లడలను వ్యాపించి తీవ్రరోషానలము ప్రజ్వరిల్ల జేయుటయు, నందుపై యీపంజాబుదురంతములను విచారించుటకై ప్రభుత్వము వారొక విచారణసంఘమును, మన అఖిలభారతదేశీయ మహాసభవారొక విచారణసంఘమును ఏర్పరచిరి. ప్రభుత్వమువారేర్పరచిన సంఘము హంటరు కమిటీయనియు రెండవది కాంగ్రెసుకమిటీయనియు పిలువబడుచున్నవి. ఈరెండుసంఘముల వారును పూర్తియైన విచారణను గావించి వారివారి నివేదికలను ప్రకటించిరిఅప్పుడు—

మంజరి.

1. హంటరుసంఘమునందున ముగ్వురు హైందవమితవాదులుగలరు
వింటిరెవారికి తక్కినదొరలకు భేదభావములు దనరె
2. వారొక తీరుపు వీరొకతీరుపు బైటపెట్టి రిరువురును
వారికి వీరికి కాంగ్రెసుసంఘము వేరు తీరుపొకటిడెను.

తే॥గీ॥ అన్నితీర్పులవలన పంజాబునందు
చిత్రచిత్ర విచిత్రముల్ చిత్రవధలు
బైటపడినవి, మనప్రభుత్వంబు వారి
సహజగుణమెల్ల జగతివిస్పష్టమయ్యె॥

ఎంతెంతలు ఘోరకృత్యములు బైలపడినను ఇంగ్లాండునందలి అసలుప్రభుత్వము వారు డయ్యరు ఓడ్వాయరు జాన్సన్ మొదలైన రాక్షసులు నిర్దోషులని నిర్ధారణజేసి వారికిగౌరవపదవుల వృద్ధిజేసిరి.

భరతదేశమునందిట్లుండ ప్రాపంచక చరిత్ర యెట్లున్నదనిన—

తే॥ గీ॥ అమెరికావారి సాహాయ్యమమరగానె
జర్మనీఘోరయుద్ధంబు సాంతమయ్యె
మిత్రమండలివారికే మేలుగలిగె
సంధిషరతులనియమించు సమయమయ్యె॥

ఆషరతులందు—

తే॥ గీ॥ తుర్కిదేశంబు జర్మనీతోడ జేరె
ననుమిషను బెట్టి యూరోపియనులు తమదు
పూర్వపగలను సాధింపబూనుకొనిరి
పిల్లిపిల్లియుపోరాడ పిల్లలెల్ల
జచ్చినట్లుగ స్వల్పదేశంబుగూలె॥

తుర్కిదేశమనిన యిప్పటికనాదినుండియు మహమ్మదీయమతమున కాలవాలమై, ప్రపంచమునందుగల మహమ్మదీయులెల్లరికిని ముఖ్యస్థానమును పుణ్యస్థానమును ఐయున్నది. ఆతుర్కిప్రాంతమునందు క్రైస్తవమతస్థానమగు “జెరూసల”ముండెను. అదియునుగాక ఐరోపాఖండమెల్లయును క్రైస్తవుల కాటపట్టైవారిమధ్యయుండ వెక్కిరించునట్లు తుర్కిదేశ మొక్కటి యన్యమత ప్రదేశమైయున్నది. పూర్వకాలమునందు క్రైస్తవులకును మహమ్మదీయులకును ఘోర సంగ్రామములుగలిగి, మహమ్మదీయు లన్యులకులొంగక తమస్థానమును స్థిరపరుచుకొనియుండిరి. వారిపాలిటి పెనుభూతమోయనునట్లీ జర్మనీ యుద్ధమొకటి సంభవించుటయు, జర్మనీతో వారు జేరుటయు జూచి మిత్రమండలివారు—

మంజరి.

సమయమువచ్చినదని బిగియించిరి సంధిషరతులతిదిట్టముగా
స్వమతగౌరవము నాశనమిస్లాంజనుల కర్మమునగలిగెనుగా॥

పుణ్యస్థలముల జేరి కాలిఫా మూలనుండమనిరి
గణ్యతజూడక వారిపెత్తనమెగావలె తురకలపైననిరి॥
ఈకష్టంబులు లోకమందుగల యిస్లాంజనులకువ్యాపింప
శోకతాఁకిన తాచులవలె నాతురకలందరును గోపింప॥

తే॥ గీ॥ హిందుదేశంబులో గల యేడుకోట్ల
కెక్కువ మహమ్మదీయులు నింతవరకు
బ్రిటిషు రాజ్యంబు వారిపై ప్రేమఁజూడ
వెలయుచును నేటి కాగ్రహావేశులైరి

తే॥ గీ॥ హైందవమునందు పంజాబు హత్యలొకటి
తురకలందరి నవమాన పరచుటొకటి
భారతీయుల చిరకాల బానిసత్వ
మొకటి, కష్టమేర్పడె దేశముద్ధరించి
ఘన నిరంకుశ పరిపాలననుదహింప॥

ఇంతలో మంట లెగయుచున్న రోషాగ్నిఁ జల్లార్చుటకో యన నూతన "సంస్కరణచట్ట" మను నొక మేఘాస్త్రము మాంటేగ్యూ ఛెమ్సుఫర్డు ప్రభువులచే ప్రయోగింపబడి, మేడిపండువలె పైపైమెరుపులను గొన్ని జూపించి, మనదేశమునంగల జాతీయ నాయకులలో బిసెంటు మొదలగువారిని కొందరిని వలలో వేసికొనుటయు; అమృతసరమునందు జాతీయమహాసభ నెహ్రూగారి యధ్యక్షతక్రిందసమావేశమై యందు బిపిన్ చంద్రపాల్, చిత్తరంజనదాస్, లోకమాన్య తిలక్ మున్నగు మహానీయులచే సంస్కరణ చట్టము బహిష్కరింపబడునట్లు తీర్మానింపబడినది. దేశమంతయు సల్లకల్లోలమైయున్నది. ఈసమయంబున "మూలిగేనక్కపై తాటిపండు పడినట్లు" కష్టముల పాలైయున్న భరతమాతకు గొప్ప యాపద సంభవించి యాసేతుహిమాచలపర్యంతమును భారతీయులను దుఃఖాబ్ధిలోముంచి వేసినది. ఆయాపద యెట్టిదనిన:—

ముఖారి - ఆది.

తిలకుండు లోకమాన్యుడీ యిలవీడిపోయె నయ్యయ్యో॥ తి॥
పలుబాధలనుభవించి - భూ - భరమడంపనెంచి
స్వజనంబువిడిపించి - చెర - సాలలోవసించి॥ తి॥
పుట్టినమొదలుగిట్టుదాక - భువిధర్మములపాలింప
గట్టిపునాదిగట్టి స్వరాజ్యమంత్రిమును నేర్పి॥ తి॥
పరదేశములకుబోయి - భరతభూమిదుస్థితిదెలిపి
తిరిగివచ్చిభారము గాంధి శిరమున నిలిపి॥ తి॥

మహానుభావుడు లోకమాన్యుడు ఆఖరుసారి ఇంగ్లాండునకువెళ్ళి యచ్చటవారికి భారతదేశస్థితిని భారతీయుల స్వరాజ్యార్హతను రూఢిగా దెలియపరచి తిరిగి జన్మదేశంబునకువచ్చి శరీరారోగ్యమును గోల్పోయి కొలదిరోజులు వ్యాధిగ్రస్థుడైయుండి అవసానదశయందు కేల్కారు మున్నగు మిత్రులును, ఇరువురు పుత్రులును తదితరబంధుమిత్రులును తనసేవయందు నిమగ్నులైయుండ, గాంధిమహాత్మునికొరకు కబురంపినవాడాయెను. తత్క్షణమే.

తే॥ గీ॥ అరుగుదెంచె మహాత్ముడత్యవుసరమున
లోకమాన్యమహాత్ము లిర్వురునుగలసి
కాల్వలైపార కన్నీరుగార్చుకొనుచు
ఒకరినొక్కరు గాగలించుకొనిరపుడు॥

లోకమాన్యుడపుడు మహాత్మునకు అప్పగింతలుచేయుచు,—

సీ॥ పసిబాలనెంతో సంతసమొప్పగాబెంచి
నాడ "కాంగ్రెసు" ను గాపాడుమయ్య
పలుభేదముల హైందవులు చీలిపోకుండ
సంమైక్యమును సల్పసాగుమయ్య

తనయులపై నాశలనునిల్పి పరితపిం
చెడు మాతృభూమికి స్వేచ్ఛగనుము
పిన్నవారిక్కట్టు లెన్ని యోగలుగును
నేర్పుతోదరివారి జేర్పుమయ్యా

గీ॥ చేయఁగల్గిన పనులెల్ల జేసినాఁడ
కాలమింతట సరిపోయె చాలెనాకు
భారమంతయు నీపైనబడియెనింక
హైందవులను ముక్తి మార్గంబునరయుమయ్యా॥

అని బల్కు సమయంబున.

తోహర.

మును శ్రీరాముఁడు పరశురామునంశను లాగినవిధము
ఘనుడుగాంధి శ్రీతిలకు దైవతాంశనుగైకొనె తత్క్షణము॥

ఆదైవతాంశ లోకమాన్యుని శరీరంబు విడనాడుచున్నప్పుడు లోకమునకిడిన సందేశంబెట్టిదనిన.—

యదాయదాహిధర్మస్య గ్లానిర్భవతిభారత
అభ్యుద్ధాన మధర్మశ్య తదాత్మానం సృజామ్యహం॥

తే॥గీ॥ ఎపుడధర్మంబు జగతిలో వృద్ధియగునో
అప్పుడే జన్మించుచుందునే నవనిలోన
గాన జనులార భయమొందగా నికేల
ధర్మమార్గంబు దప్పక దనరుడెపుడు॥

అనుచునా గీతారహస్యవేది భగవద్గీతనొక్కసారి పారాయణ జేసి హరిపంచక శరీరంబువిడచి పరమేశ్వరునితో నైక్యమొందెను.

జేయ్ శ్రీమద్రమారణ గోవిందోహరి జేయ్ శ్రీలోకమాన్య బాల
గంగాధర తిలక్ మహారాజుకు జేయ్.

తోహర

కలికాలంబున తిలకు యుగంబిదెగడచిపోయె జయయనగ
సలిలతశాంతుడు గాంధిమహాయుగజననంబయ్యెను శుభమనగ
గాంధి మహోదయమైన వెంటనే కాంతిదిక్కులకు వ్యాపించె
అంధకార బంధురము వీడిజనులందరొక్కటై మేల్కాంచ॥

తే॥ గీ॥ నవయుగారంభ సమయమానందభరిత
మై చిరునగవులందేలు ననగ నేడు
నూతనవికాశమనెడు భానుండదే మ
హోదయంబందె జయజయనాదములను
గాంచుడీ యిదే గాంధియుగంబువచ్చె॥

శ్రీ మహాత్మగాంధికి జేయ్
శ్రీ భరతమాతకు జేయ్

# గాంధియుగము

తే॥ గీ॥ భగవదాంశ సంభూతుడౌ పరమపురుష
ధర్మయుగమంత జయజయ ధ్వానములను
జగతి నారంభమయ్యె తత్క్షణమెగురిసె
పుష్పవర్షంబు భారతభూమిపైన॥

అప్పుడొక్కసారి ఆసేతుహిమాచలపర్యంతమును, భారతభూమిని తేరిపారజూచి, స్థితిగతుల దెలసికొని,

మంజరి

౧ హిందుమహమ్మదు రెండు తెగలవారేకమాట యొకటి
ఎందును దౌర్జన్యంబను మాటయె యెంచకుండు టింకొకటి
౨ అతిమితవాదము లంతరించి జనులంద రేకమగుటొకటి
సతతము కాంగ్రెసు జూపెడి త్రోవనెజనుచుండుట వేరొకటి
3 వెంటనె యీపనులను నెరవేర్పగ వేవిధములయత్నించె
ఒంటిరిగా శ్రీగాంధి మహాత్ముడె యుద్యమమును నడిపించె॥

హిందువులును మహమ్మదీయులును ఒక్కటే దేశము నందు జన్మించి, యొకరితోనొకరు పోరాడు చుండుట దేశానర్థక దాయక మని చక్కగా నెఱింగి యీ యిరు తెగలవారికిని మైత్రిపొసగజేయ నెంచి మహమ్మదీయ మతమునకవమానము తటస్థించిన యీసమయమే యుక్తమైన సమయముగా గ్రహించెను. ఆసమయంబునందు

తే॥ గీ॥ అప్పుడాలీద్వయము, షౌకతాలియును మ
హమ్మదాలియు చెరనుండి యరుగుదెంచి
స్వమతగౌరవ నాశన సంభవమున
శోకతప్తులై దూకిరార॥

ఆలీసోదరులు—

కళ్యాణి - త్ర్యశ్రగతి.

ఔరా! ఖామా! మునే విధి మోసగించితోరి దురాత్ముఁడ కుమంత్రిజార్జి॥ ఔ॥
కరుణారస మొల్కఁగా బల్కి మాకు గల భారము వణతు
ననుచు నెంతో మదినమ్మించితో మోసకారీ మతారీ॥ ఔరా॥

ఆహా! ఏమిది! యింత పట్టపగలే మాకనులలో దుమ్ముకొట్టి మామతమును నాశనము చేయు నెంచితిరా కానిండు-కానిండు.

కన్నడ దర్బార్ - త్రిపుట.

[“బంటువా పిరికిబంటువా” వరుస్తరు.]

ప॥ పందలా పిరికిపందలా - ఛీ శుద్ధ॥ పం॥
అ॥ ఎందెందునుర్ర దేశమాత - యెనలేని యిడుమలనుభవింప॥ పం॥
ప॥ అందును మా తుర్కి రాజ్యమే - అంత ముందున పుడెటులను మా.
డెందమెంతో గుందకుండు మా - కెందుకింక జన్మంబవనిలో॥ పం॥
మామహమ్మదు మతమందు మేము జన్మించిన। మానుష ముకేకే
బ్రతుక జెల్లునా।
మామతంబు ధ్వంసంబుగాగ నీ। భూమి నేటికి బ్రతికియుండుట।
మేమిట హిందూభువిగలట్టి। యేడుకోట్లు దేశము వీడియు
మామత రక్షణకే గెదమి। ప్రేము వెక దీయదగదింక॥

సీ॥ మతము నాశనమైన మానంబి కేదిమా
పాణంబి కేల యీ బ్రతుక దేల
మా తుర్కి రాజ్యంబు మాయమా వెనుక యీ
జన్మంబి కేల మా శౌర్యమేల
మా గౌరవంబెల్ల మాయమైపోయిన
మా పౌరుషంబన్న మాటయేడ

NATIONAL ARCHIVES LIBRARY No 2792 Date 3.3.72 GOVT. OF INDIA

మాకాలిఫా నవమానించుతరిని మా
కాత్మగౌరవ మెట్టు లమరగలదు

గీ॥ ఘనమహమ్మదీయమతాన జననమొంది
పైన, భారతమాతృగర్భమున బుట్టి
పౌర యాలీసహోదరులనగ మ్రోగి
తుదకు మేమిట్టి హైన్యమొర్తుమె ధరిత్రి॥

ఈవిధమున——

తోహర

చాల నాగ్రహావేశులైన యా యాలీసోదరులనుగాంచి
కాలుచున్న నిర్వార్పినట్లు శ్రీగాంధి యిట్లువచియించె॥

వసంత - చతురశ్రగతి.

[“తగదుతగదు సుమ్ము తరుణులనమ్మట” వొ స్తరు.]

గాంధి——

తగదుతగదు మిత్ర త్వరపడు చెప్పెదు॥ త!
మగటిమిగలార లిట్లాచరింపదగు నె మానుడయ్య దౌర్జన్యము॥త॥
సకలజీవులను సృష్టించుచున్న। సర్వేశ్వరుడుండ నెం
దుకితరు లేవిధమా హింససేయు। టకుపూనుకొందు? ర౧
తకన్న వేరే మంచిదోవలే! దా! దలంచుకొండీ ఊ
రకయిటుకోపించిన లాభంబగునా। పరాత్పరుండే మీ
కిక సౌఖ్యమునొసంగునయ్య, యెపుడు న। హింసయు త్తమం బల
శాంతముననె
సకలంబును గెలుతుమెప్పటికైన। శాంతమొక్కటేమన మోక్షంబు॥త॥

పూరికళ్యాణి - రూపకం.

[“శోకింపకుమా జననీ” వొ స్తరు.]

కోపింపకుడీ - వినుడీ - కోపము నాశనము సేయు॥ కో॥
౧ హానిసేయువారికెదురు - హానినిమది దలపవలదు
పైనగలడు పరమేశ్వరుడాపదల బాపి బ్రోవగలడు॥ కో॥

2 వైరినాశనముగోరరు - వైరిప్రాణములజీరరు
పరమపూర్షులేవారును - ప్రాణిహింసమదినోర్వరు॥ కో॥
3 శాంతమనగనెంతయనుచు - సుంతయునుదలంతురేమొ
శాంతమూని జగమునెల్ల - వంతమున జయింతుమయ్య॥ కో॥

తే॥ గీ॥ శాంతమేభూషణము పృథ్విజనులకెల్ల
శాంతమే మోక్షపదవికి చేయబాట
శాంతమే సర్వసుఖముల సాధనంబు
శాంతమే యద్వితీయమౌశక్తిమనకు॥

ఇట్లు,—

తోహర.

సకలవిధంబుల గాంధిమహాత్ముడు శాంతిమతముబోధించి
అకలంకాత్ముల తురకసోదరులనప్పుడె తనతో నొప్పించె॥
అంతటనెల్ల మహమ్మదీయులును శాంతిపథంబున జనుచుండన్
సంతసమున హిందువులు వారలను సఖ్యతతోనుండన్॥

అప్పుడు,—

తే॥ గీ॥ హిందువులును ముసల్మానులేకమైన
గాని ముక్తిలేదని బాగుగా గ్రహించి
సర్వవిధముల యత్నముల్ సలిపి సలిపి
ప్రథమ విజయంబు శ్రీగాంధిబడసె నహహా॥

ఇక తరువాత రెండవవిషయమేమనగా కాంగ్రెసుమహాసభలో తన నూతనోద్యమమగు సహాయనిరాకరణ సిద్ధాంతమును ప్రవేశబెట్టి ఆమహాసభవారిచే నంగీకరింపజేయుట. ఇదినెరవేరినగాని దేశమంతటను నూతనోద్యమము బాగుగవ్యాపింపనేరదు. మహాసభ మామూలుగా డిశంబరునెలలో జరుగుచుండును. కాని మహాత్మునకప్పటివరకును వేచి యుండుట కిష్టములేక అక్టోబరునెలలో అవుసరమహాసభయొకటిజరుగు

నట్టు లేర్పాటు చేయుగలిగెను. ఆమహాసభకుముందు దేశమెట్లున్న దనిన,—

మంజరి.

౧ రైతులపాలిటి రక్షకుడగు శ్రీరాముడెవచ్చెనటనువారల్
స్వాతంత్ర్యంబును స్థాపించుటకయి జగతిబుట్టె ననువారల్
౨ మావైశ్యుండని మురియువారును, మాహిందువె యనువార్గా
మావేల్పితడే మాదిక్కితడని మరిమరి మురిసెడువార్గా
౩ అఖిలదేశముల నన్ని ఖండముల నీతడె నాయకుడనిమోగ్రగా
సుఖములొసగు శ్రీగాంధిమహాత్ముడు చురుకుజూపె నతివేగా॥

తే॥ గీ॥ అంతివరకును మన జ్ఞానవంతులనెడు
హూణభాషావిశారదులొకరెబోవు
కాంగ్రెసుమహాసభకు నేడు గాంధివలన
మూలమూలలవారును బోయిరార॥

సామాన్యజనుల స్థితి యిట్లుండ నిదివరకు రాజకీయరంగమున ప్రఖ్యాతి గాంచియున్న వివిధతెగలవారు గాంధి యుద్యమమునందు విశ్వాసము లేక కలకత్తా మహాసభయందు వ్యతిరేక వాదనకై బిశెంటు మాలవ్యా, పాల్, దాస్ మున్నగు వారు తీవ్రపట్టుదలతో వచ్చియున్నారు.

తే॥ గీ॥ రాజ్యవర్గంబు వారి నిర్బంధమునను
మాతృదేశంబువిడిచియు, మరలివచ్చి
నట్టిలజపతిరాయి యధ్యక్షుడయ్యె;
యెన్నడును రాని జనసంఖ్య వన్నెమీర
జయజయ ధ్వానముల సభసాగెనపుడు॥

అధ్యక్షుని సహజగంభీరోపన్యాసము ముగిసినది. అంత గాంధి మహాత్ముడు క్లుప్తముగా తన సహాయనిరాకరణ తీర్మానము నుపపాదించుచు.—

కాఫీ— చతురస్రగతి.

["వినుమా నామనవిని గైకొనుమా యిటుగనుమా"] [మోస్తరు].

వినుడీ నామనవిని గైకొనుడీ మదిగనుడీ॥ వి॥

అనుమానింపకుడీ యసహాయోద్యమ మందుఁ॥ వి॥

హిందూ భువియందున పూర్వమునందుఁ। ప్రహ్లాదునిమతి మే
ముందు। నగచాట్లను బాపుమందు। దుండగములమానుపు
నెందు। భరతభూమిసౌఖ్యముబొందుఁ। జగమంతయు శాంతము
నొందు। పశుబలమిక నాశముజెందు।; ఘనయసహాయోద్యమ
మందు। సత్యమునే స్వాంతంబందు। గలనెల్లరు గెల్పును
బొందుదురు;గాన పంతాన రాజ్యంబు వారికెటులైన నెంతైన
సాయంబునీక పోనమాన మెవ్వడుగాచుకొనువిధాన
ఆర్యులమేమైన జగాన ప్రఖ్యాతిగాంచితిమైన
భరతజననిపాదములావ దాస్యబంధము లెల్ల
బిరాన తునకలౌ న। హాహాయన॥ వినుడీ॥

సీ॥ గౌరవబిరుదముల్ కాంక్షించుటొక్కటి
సర్కారువిందుకు సాగుటొకటి
పిన్నవయస్కుల బీల్చి పిప్పిగసేయు
విద్యకై భ్రమపడు వెఱ్ఱియొకటి
న్యాయంబుపేర నన్యాయంబుగావించు
కోర్టులపైఁగలపిచ్చికోర్కెయొకటి
ప్రజలదాస్యము రూఢిపరచు నూతనచట్ట
మేసర్వమిదు నన్న యాసయొకటి
గీ॥ అన్యదేశంబులందు తయారుసేయు
వస్త్రములపైన వ్యామోహపడుటయొకటి

భరతభువిలోన గౌరవ ప్రాతములగు
విషయములుగావు వానిని విడువవలయు॥

"కావున ప్లీడర్లందరు తమవృత్తిని విసర్జించి - పంచాయితీలను నెలకొల్పవలయును ప్రజలుకోర్టుకెక్కరాదు. విద్యార్థులు తమతమ ప్రభుత్వవిద్యాలయముల తక్షణమే బహిష్కరించవలయును. మరియు మాంటేగ్యూఛెమ్సుఫర్డు నూతన సంస్కరణ చట్టము ననుసరించి జరుగనున్న శాసనసభా యెన్నికలలో నెవరును పాల్గొనరాదు. అభ్యర్థులుగానున్నవారు మానుకొనవలయును. ప్రజలెవ్వరును "ఓట్లు" అనగా తమసమ్మతులనొసంగరాదు. విదేశవస్త్రములనందరును బహిష్కరించి, రాట్నముల నెలకొల్పి వానిపై తీసినదారముతో నేసిన గుడ్డలనే ధరించవలయును. ప్రస్తుతమీ కార్యక్రమమును జయప్రదముగా సాగించెదరేని తదుపరి సైనికభటులు, పోలీసువారు మొదలైన ప్రభుత్వోద్యోగులు రాజీనామానిచ్చుటయు పన్నులెగవేయుటమున్నగు విషయము లమలున బెట్టబడును."

ఇదియే శ్రీ గాంధి మహాత్ముని తీర్మానము. ఈతీర్మానమును శ్రీమోతీలాల్ నెహూరుగారు బలపరచిరి. మౌలానా షౌకతాలీ, శ్రీమతి సరళాదేవి మున్నగు వారామోదించిరి. గాని—

తోహర

చాలతీవ్రమగు చర్చశాసన సభలవిషయమునజరిగె
పాలుదాసు మాలవ్యమొదలగు వారొకసవరణనొసగ॥
అనిబిసెంటును మితవాదులు ససహాయోద్యమమే చెడుగనిరి
ఘనమహాజనులెల్ల గాంధి తీర్మానమె యంగీకృతమనిరి॥

జేయ్ శ్రీమద్రమారణ గోవిందోహరి శ్రీమహాత్మగాంధికి జేయ్,

కాంగ్రెసు మహాసభను వశపరచుకొనుట మహాత్ముని రెండవ విజయము. వెంటనే సేలం విజయరాఘవాచార్యులు, కొండ వెంకటప్ప

య్య పంతులు కేల్కారు, మున్నగు వివిధదేశనాయక ప్రముఖులు తమతమ శాసనసభాభ్యర్థి పదవులను వదులుకొనిరి.

కాంగ్రెసుమహాసభ ముగియుటతోడనే దేశమంతయు మూల మూలలగూడ నెట్టికోలాహలమున నున్నదనిన—

కీర్తన.

గౌరవబిరుదుల కాంక్షింపకుడు - సర్కారు విందుల చవిజూడకుడు
ప్లీడరువృత్తిని బూనకుడు - విదేశచదువుల చదువకుడు
ప్రభుత్వకోర్టుకు సాగకుడు - పంచాయితీలను నెలకొల్పండి
రాటము లెల్లెడ సాగింపండి - "వోటో" కలేనియు నివ్వకుడు ॥గౌ॥

ఈవిధమున స్త్రీలు పిల్లలు పెద్దలు, విద్యావంతులు, విద్యావిహీనులు ఆబాలగోపాలము నన్ని ప్రాంతములందును బయలుదేరెను. అప్పుడు

సీ॥ శాసనసభలలో చాలించుకొనువారు,
నభ్యర్థులుగనుండు టాపువారు
గౌరవబిరుదముల్ బారదోలెడువారు
ప్లీడరీవృత్తిని విడుచువారు
ప్రభుసహాయ్యము విసర్జనసేయువారు
కోర్టులకేగక దీక్షగొనెడువారు
పంచాయితీల నేర్పరచెడివారును
రాట్నంబు లెందుఁ జేబట్టువారు
తే॥ గీ॥ గాంధినామసంస్మరణచే కాలమెల్ల
గడుపువారు, నుపన్యాసమిడెడువారు;
అన్నిచోట్లను గాంధిమయంబుగాగ
మించుకోలాహలంబు గాన్పించెనపుడు॥

రవీంద్రనాథ్ ఠాకూరు మహాకవియంతటి మహనీయుడు తనగౌరవబిరుదును విసర్జింప నావార్త ప్రపంచకమంతయు వ్యాపించెను.

## తోహర.

అంతట శాసనసభ్యుల యెన్నికలారంభించెను దేశమున
పంతముతో పసగల్గువారెవరు పాల్గొనకుండిరి కోపమున।
మితివాదులును బిశెంటు "పార్టి యు"ను మిగతా కొందర నాయకులున్
అతికష్టంబున మూడునాలుగనుమతులొందిరి యెన్నికలన్।
జనసామాన్యం బెన్నికలయ్యెడు స్థలములకైనను బోలేదు
వినయముతో శ్రీగాంధిమహాత్ముని యనుమతి మీరగలేదు।

తే. గీ. భరతదేశంబులోన నేప్రాంతమునను
నూటికేబదిమందియే ఓట్లనిచ్చి
తక్కినజనంబులెల్ల పంతంబుబూని
యెన్నికస్థానములకైన నేగకున్న
సంస్కరణచట్టమే బహిష్కారమయ్యె।

ఈసందర్భమున ఒక తమాషాఅయిన కథ.

---

ఓట్లగమ్మత్తు :—ఓట్లిచ్చేరోజున, పాపము, ఉదయమున ఓట్ల ఆఫీసరులందరు ఆయా యెన్నికస్థానముల జేరి తమపెట్టెలతో ఓట్లురికార్డుచేసుకొనుటకు సిద్ధముగ కూర్చొనిరి. ఒక్కపురుగు జాడాలేదు. మధ్యాహ్నముగూడ గడచింది. ఎవరూరారు. కూర్చుని కూర్చుని కాళ్లు గుద్దులుపట్టిపోతున్నవి. సాయంకాలముగూడ సమీపించినది. ౬ గంటలు మించితే ఓట్లుపుచ్చుకొనగూడదు. ఈలోపల యెవరూరాలేదు. ఏమిచేతుమా అని యెదాగుండెపడి కూర్చొనియుండగా చివరకు ఏఒకరో యిద్దరో వచ్చేవారు. ఇకవారితో కొన్నిచోట్ల సంభాషణ,—

ఆఫీసరు—ఏమయ్యో - ఎందుకువచ్చావ్ ?
రైతు—ఈడ వడ్లు యిస్తారంటగా.
ఆ—బడ్లుగాదోయి-ఓట్లు.
రై—ఏవ్వో కూసినిత్తురు. సచ్చిపోతుండాం.

ఆ—మేముగాదోయి నీవుయియ్యాలి.
రై—నాదగ్గరేముంది బాబయ్యో.
ఆ—నీఅనుమతి యిచ్చి కిందివారలలో ఎవరికోనలుగురి కిచ్చిపోవయ్యా.
రై—అందరికి తలోటియేతురు.
ఆ—అందరికివేయగూడదు. ఎవరికోనలురికే వెయ్యవయ్యా
రై—అపచ్చపాతాలు మాకెందుకు లెత్తురు.

(అసికాగితమునుతీసుకొని పైనుండి క్రిందకి పెద్దగీతగీసి యిచ్చిపోవుచున్నాడు.)

మరియొకడు—ఆ॥ ఇదుగో బీూకులంఅయనకు నకవెయ్యవయ్యా, నేనుసేనికిపోతుండాగాని మరిచిపోతారేమో, ఆయన నిన్న అర్ధరాత్రేళ వచ్చి మరిమరి చెప్పిపొయ్యాడు. పాపం ఒకవెయ్యండి.

మరియొకడు—ఇదుగో మావుస్నెమ్మెల్నెవరయ్యా రమ్మని సాటించింది. ఇదుగో పిచ్చిమొగం ఆయన. మాకుసోడాబుడ్లిస్తానంటివే యేవయ్యా యిటుతే మాకేంపని లేదనుకొంటున్నానా ఘొట్లా॥

ఈవిధమున ఎన్నికలు హాస్యాస్పదమై నూతన సంస్కరణచట్టము పాడుపడుటయు, ఏ పది పదిహేనుఓట్లతోడనో కొందరనామకులు పోయి శాసనసభలలో గూర్చునుటయుసంభవించినది, ఇది శ్రీ మహాత్మ గాంధిగారి మూడవ విజయము.

జేయ్ శ్రీమద్రమారమణ గోవిందోహరి
శ్రీమహాత్మాగాంధికిజేయ్

తోహర

అప్పుడు దేశమునందసహాయోద్యమమున నమ్మకమతిహెచ్చి
గొప్పగొప్ప త్యాగములనుజేసియు చప్పునముందుకువచ్చి॥
సంతసమున కాంగ్రెస్ విధానము జనులాచరణను బెట్ట
అంతలోన సంవత్సరకాంగ్రెస్ అరుదెంచెనునాగపురి॥

తే॥ గీ॥ లోకమాన్యతిలక్ మూర్తి యీలోకమునను
బ్రతికియుండిన నాతని పోలబడెడు
యీమహాసభాధ్యక్షుతయిపుడు విజయ
రాఘవాచారి కబ్బె నీరాష్ట్రమందు॥

తే॥ గీ॥ చిత్తరంజనడాస్ తనవృత్తిమాని
వంగ దేశంబున నఖండ ప్రజ్ఞజూపి
గాంధి కార్యక్రమము పూర్వగా దలంచి
యనుచరులతోడ నాసభకరుగుదెంచె,

తే॥ గీ॥ హైందవులపట్ల తమసహాయ్యంబు దెలుప
నాంగ్లదేశీయ కార్మికులంపినట్టి
వెడ్జివుడ్డును బెన్స్పూరు వేడ్కతోడ
సభకువచ్చియు బడసిరి స్వాగతంబు

తే॥ గీ॥ ఆశలను వీడి మితవాదు లరుగలేదు,
ఆటలిక సాగవని బిశెంటచట లేదు,
ముప్పదికి మించు వేలు సముద్రముతోడ
స్వచ్ఛమైనట్టి దేశీయజనులువచ్చి
సభనలంకరించిరి గాంధి సైన్యమనగ॥

ఆ మహాసభయందు చర్చించ వలసిన ముఖ్య విషయములు రెండుగలవు. అందు మొదటిది.

తే॥ గీ॥ బ్రిటిషురాజ్యంబులోన జేరిన స్వతంత్ర
పాలనముగోరి శాసనబద్ధమగుచు
కృషినొనర్చె కాంగ్రెసుసభ యింతవరకు,
శాంతియుతమును న్యాయమౌ సర్వవిధుల

పరులసాయంబుగోరక స్వపరిపాల
నంబు సాధింప తీరుమానంబు వచ్చె॥

ఈవిషయమున తీర్మానముప పాదించుచు గాంధిమహాత్ముడు—

ఫీల్వా—రూపకము.

[“తలకు దగని మాటలిపుడు” మోస్తరు]

గాం—

పరులనెపుడు నమ్మకొనియు పరుగుల బెట్టకుడు ॥ప॥
ధరస్వశక్తిగలిగి మెలగ పరమసుఖంబెపుడు॥ప॥
ఎన్నాళ్లు బ్రిటిషురాజ్యము కెంతయు లోబడెదరయ్య
యెన్నడైన మనగతియిక నున్నది మనలోపలనె ॥ప॥
గాన నిర్బంధంబులెపు డమానుషమంచెంచి సకల
మైన విధములనుశాంతము బూనియుసాగరయ్య॥ ప॥

బ్రిటిషు రాజ్య సంబంధమున్నను లేకున్నను న్యాయబద్ధమును శాంతియుతమును ఐన అన్నిమార్గములను స్వరాజ్యము సాధించవలె నని తీర్మానము.

ఇట్లుమహాత్ముడుపపాదించిన తీర్మానమును సహజ గంభీరోప న్యాసములో శ్రీలాలా లజపతిరాయిగారు బలపరచిరి. అంతట ఒకరి రువురు మాత్రము భేధాభిప్రాయముగనుపరచినప్పటికిని మహాజనులేక గ్రీవముగా తీర్మానము నామోదించిరి. ఇంక మరియొక ముఖ్యతీర్మా నము గలదు. ఇయ్యదిసహాయ నిరాకరణ పూర్తితీర్మానము. అనగా గాంధి మహాత్ముని కార్య క్రమమునునుసరించి గౌరవబిరుదముల విస ర్జించుట మొదలుకొని పన్నులెగ కొట్టుట వరకును కాంగ్రెసు సభ వారనుమతించి, యా యావిషయములను సమయోచితముగ నాచర ణలో బెట్టునధికారము కాంగ్రెసు ఉపసంఘవారి కొసగుట.

తే॥ గీ॥ చిత్తరంజనదాస్ తనసేనతోడ
గాంధి తీర్మానమున మార్పుగలుగజేయ

గట్టి పట్టును బట్టెనుగాని తుదను
మార్చుకొనెబుద్ధి శ్రీ గాంధిమహిమవలన॥

ఆమహా సభలోనికి వచ్చి - జాతీయమహాప్రవాహమో యన్నట్లు విజృంభించుచున్న ౩౦,౦౦౦ గాంధి సైన్యమునుజూచి విస్మయమునొంది నవాడై, తనవ్యతిరేక భావములను మానుకొని, మహాత్ముని సంప్రదింపువలన వివిధనాయకులచే సర్వజన సమ్మతముగ బొందుపరుపబడిన సహాయనిరాకరణ తీర్మానమును తానే మహాసభలో నుపపాదింప నంగీకరించెను.

తోహార

౧ అంతటనే శ్రీచిత్తరంజనుడు సంతోషముతోడ
సొంతంబగు తీర్మానము సభలో స్వయముగ దెలిపెనునాడు॥
౨ పాలు లజపతి నెహ్రూ మొదలగు వారుపన్యసించి
చాల చర్చగావించిన పిమ్మట సభ్యు లనుమతించి॥
జయ మహాత్మ జయ గాంధికిజై యని సంబరమునుజూపి
పయనంబయ్యె మహాజనంబపుడు భావిసత్వమును బాప॥

ముఖ్యమైన తీర్మానములు రెండు నేకగ్రీయముగా సభలోనామోదింపబడెను. వెడ్జివుడ్ బెన్ స్ఫూరు మొదలగు వారెల్లరునుగూడ అనుకూలముగ మాట్లాడిరి. శ్రీశారదాపీఠ శంకరాచార్యులువారును, ఆలీసోదరులును హిందూముస్లిమ్ సఖ్యతను గురించిచాల గంభీరోపన్యాసములగావించిరి. అంతమహాసభయొక్క కార్యక్రమము జయజయ ధ్వానములతో ముగిసి శ్రీగాంధిమహాత్మునికి యఖండదిగ్విజయముచేకూరెను. ఆసమయమున మహాజనులందరి తరపునమహాత్ముడు జాతీయజెండాను ప్రతిష్ఠించెను. ఆజెండామహాత్ముల మెట్టిదనిన.

బేహాగ్ - ఏకాతాళం.

"ఖండాంతరముల ఖ్యాతిగాంచి జయముగూర్చెడి జెండా॥ ఖం॥
ప్రచండమైన పరపాలన పారద్రోలే ప్రజలయుండ ॥ఖం॥
హిందువులయెడ మెట్లున్నా॥ఇసలాము నందునపచ్చనై
యందితర మతముల ధర్మమందున ధవళమై వెలుగుజండా ॥ఖం॥
మెండుగా స్వేచ్ఛనొసగు। దండియయిన రాట్నచక్రము। నిండుగా
ధరియించినట్టి నిరుపమానమైన జండా ॥ ఖం ॥

మంజరి

౧ ఆమహాసభముగియగానె యుద్యమమెల్లడ వ్యాపించి
గ్రామగ్రామముల కుగ్రామములను గాంధిబోధవినిపించె॥

౨ గ్రామ గ్రామముల సంఘము లేర్పడి కాంగ్రెసులో చేరి
నీమముతో కాంగ్రెస్ విధానమును నెరవేర్చెడివారు॥

3 ప్లీడరు వృత్తిని విడిచిపెట్టి తమ పీడబాపుకొనువారు
పాడు నౌకరీల్ వదిలి దాస్యపు బంధము తెంచెడివారు॥

౪ విచ్చల విడిగా నెచ్చట జూచిన వృద్ధిమైరి దినదినము।
స్వచ్ఛమైన యసహాయోద్యమ మతిబలముగాంచెననుదినము॥

ఈవిధమున దేశమంతయు నమితోత్సాహమున కార్యదీక్షగైకొని కృషిసల్పుచుండ రెండుమూడు మాసంబులు గడచుటయు, నంత దేశములోని పరిస్థితు లెరుంగుటకయి కాంగ్రెసు ఉపసంఘము వారొక సమావేశము గాదలచి,—

సీ॥ అందరికన్నతా ముందంజవేయుదా
ర్ఢ్యంబు గల్గినయాంధ్రరాష్ట్రమందు
ధైర్యసాహసములు త్యాగంబునకు సమ
ర్థతగల్గు నాంధ్రరాష్ట్రంబు నందు

శ్రీ గాంధిమహనీయు చిత్తాను సార వ
ర్తనకు తావౌనాంధ్ర రాష్ట్రమందు
ఘనపూర్వచారిత్ర గలిగి విజృంభించు
ప్రతిభ గల్గిన యాంధ్ర రాష్ట్రమందు
తే గీ॥ దివ్యకృష్ణానదీ పుణ్యతీరమందు
కనకదుర్గామ తల్లి నిల్చినస్థలాన
విజయవాడలోపల సమావేశమైరి
వివిధ దేశీయనాయక విబుధులెల్ల॥

తో హా ర

1 అడుగోయిడుగో గాంధిదేవుడే యరుగుదెంచుననుచు
వడివడిజనులెల్లరు సంబరంబున వెడలిరతనిగదలచి॥
2 ఇసుకరాల్చుటకు సందులేక జనులెందరో మూగిరియాపురిని
అసహాయోద్యమ వాదులెందరో యగపడునప్పటి స్థితిగనిన॥
3 కాలినడకపై వందలమైళ్ళు గదలివచ్చిరుత్సాహమున
వేలులక్షలు గాంధిభజనలే వినిపించినవెల్లెడను॥

కాంగ్రెసు ఉపసంఘము సమావేశమైనది. అసహాయోద్యమము నందు ప్రజల కెట్టివిశ్వాసముగలదో గనుగొనుటకును, ఉద్యమమునందలి ముఖ్యోద్దేశమును గొనసాగించుటకును, ఆసభ వారిట్లు నిర్ణయించిరి.

తే॥ గీ॥ కోటి జనము కోటిధనము గూర్పవలయు
కోటిలో నాలుగవ వంతు రాటములను
దేశమందెల్లచోట్లను త్రిప్పవలయు
జనులు కృషిసల్పి రెండుమాసములలోన
నీపనులు మూడునెరవేర్చు డెల్లచోట్ల॥

అను నీమహాసందేశము దేశమున కొసంగి, వివిధ నాయకులు లక్షల కొలది వచ్చియున్న ప్రజలకు వివిధ ప్రదేశములందు గంభీరోపన్యాసము లిచ్చిరి. ఆసమయం బెట్లున్న దనిన,—

సీ॥ లక్ష్మిసీతస్వరాజలక్ష్మియై బ్రిటిషు దీ
వులనెడు సింహళంబునను జిక్క
శ్రీరామచంద్రుడే శ్రీగాంధియై సీత
విడిపింపగా బయల్ వెడలినాడు
ఆంజనేయుండన నాలీద్వయంబిప్డు
స్వామితో పాటుగా సాగినారు
లక్ష్మణునకుమారు లజపతిదాసులై
యన్న చెంగటనిల్చియున్న వారు

తే॥ గీ॥ సపరివారంబుగా గాంధి సాగివచ్చి
దండకారణ్యమున నేడు దండువిడిసె,
స్వామికిని తోడు మీరెల్ల వానరులయి
శాంతమను మాటమరువక సాగరయ్య॥

ఆసభ ముగియుటతోడనే వివిధనాయకులు తమతమ పురంబులకు విచ్చేయుటయు. శ్రీగాంధి మహాత్ముడు ఆంధ్రదేశ సంచారము గావింప దొడగెను.

పంచచామరము.

మహాత్ముడంత నాంధ్రదేశమండలంబులందుతా
విహారమప్డొనర్చి వారిపెక్కుచోట్ల నాగుచున్
సహోదరాళిఁ జూచిమెచ్చి సంతసంబు గూర్చివా
రహింసనెప్డు వీడరాదుటంచు బోధసేయుచున్॥

ఇంకాపోయినచోట్ల నెల్లడలను తిలక్ నిధికి వేలకు వేలుధనము పోగుజేయుచు స్త్రీలకు బోధజేసి వారు త్యాగశీలురై యర్పించు నగలునాణెములు గైకొనుచు ఆమహాత్ముడరుగుదెంచుచుండ నాంధ్ర దేశజను లెట్లున్నారనిన,—

హిందూస్థాని భైరవి త్రిశ్రలఘువు.

[అదిగో చూడు చాన-మోస్తరు]

అదుగోవచ్చు దేవు డతడేమనవిక బోవు॥
పడుపు వృత్తిబోవు। పాపముల బారదోలు తావు॥ అ॥

3 పరసుఖము లొసంగుఁ। సం। బరమిక మదిపొంగుఁ
అరిబలమికఁ లొంగుఁ దౌర్జన్యమెందుఁ దొలంగుఁ గ్రుంగుఁ॥ అ॥

౪ కలియుగంబునందుఁ। పశు। బలము మరణమొందుఁ
ఇలదుండగం బెందుఁ। లేకుండు,। గలుగు శాంతమికెందుఁ॥ అ॥

అనుచు నువ్విళ్ళూరుచున్న ఆంధ్రదేశమునందు పవిధప్రదేశములుజూచి మహాత్ముడు ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారున్న చీరాలపేరాల గ్రామంబులకు జేరి, యచ్చట,

చంపకార్థము — కమాచిరాగము — ఆదితాళము.

చ॥ గనుగొనెనాపురంబులను గోపురముండెడి రామదాసులఁ
గనుగొనె రామదండు మొనగాడగు ధీరుని నాంధ్రరత్నముఁ
గనుగొనె త్యాగశీలురను గన్గొనె సందొకవీరమాత, గాం
చెనునవ శాంతిపుంజమును॥ స్వేచ్ఛామతులై వినుడీ చాటుగనుడీ॥ స్వే॥

1 భేషుభేషు మీధైర్యము నతిశాంతము। నుతిపాత్రము॥

2 వినుడు నామాటలు, శాంతముఘనము। భూమణమెంతయు పావనము
మదియాగ్రహ మెందుగొనకుము నాశనము, ఇదినిజము॥ స్వే॥

3 భరముగమీరెల్ల మీదుపురము। వీడఁ వలసిన యవసరము.
భరమని సంకటముని తరమగునాయని జెప్పఁ జెల్లదు॥ స్వే॥

వారందరు పురపాలకసంఘము వలదని ప్రభుత్వముతో పట్టు దలపట్టియుండిరి. వారిని గాంధి మహాత్ముడు అవసరమైనచో పురమును విడిచి బయటికి పోయి పురపాలకసంఘమునుండి విముక్తులు గండని సలహానిచ్చెను. ప్రజలా ప్రకారమేతదుపరియాచరించిరి.

తోహార

అంతమహాత్ముండాంధ్ర దేశసంచారము ముగియించి।
యెంతో ధనము తిలక్ స్వరాజ్యనిధికేర్పరచియు జనుదెంచె।

అప్పుడు దేశమెచ్చట జూచినను ఎట్లున్న దనిన

తే॥ గీ॥ కోటిరూప్యములు వసూలు కోటిజనులు
కోటిలో నాలుగవ వంతురాటములిక
నమరు టెప్పుడా యెప్పుడాయని జనంబు
లాతురతనోడ కృషిసల్పి రన్నిచోట్ల

ఇంకను కోటిధనము కోటిజనులు కూడియుండలేదు. మహాజను లిట్లుండనంతలో మాసము రోజులు గడచిపోయినవిఆసమయమున ప్రభుత్వమువారును, గాంధి యుద్యమము నెడల విముఖతగలవారును నెట్లున్నారనిన,—

సీ॥ గాంధియుద్యమమందు గల పస యీదెబ్బ
తో తేలుననుచు సంతోషపడుచు
కోటిజనంబైన గూడకున్న యెడల
ముప్పదికోట్లింక యెప్పుడనుచు
విద్యార్థులెందరు ప్లీడరులెందరు
మానిరో యిదియల్లెయరానటంచు
అన్నింట చివరకుసున్నవైనగుబాట్లు
గలుగుగాంధికటంచు దలచుకొనుచు
తే॥ గీ॥ వేడుకను జూడకొందరు వేచియుండ,
బెదురుగలిగియు మనరాజ్యమెదురుజూడ;

గాంధిచే నియమితమైన గడువు వచ్చె
నీశ్వరుండండె శ్రీగాంధి కేమికాదువ।

ఈలోపుగా మన ప్రభుత్వవర్గమునందొక మార్పు జరిగినది.

సీ। ఎవని ప్రభుత్వమందెన లేని నిర్బంధ
ములు సంభవించె నీభూమిలోన
ఎవని హయాములో భువినెందు లేనట్టి
రౌలతు చట్టమేర్పడియె మనకు
ఎవని పాలనమునందిచట పంజాబులో
రాక్షసకృత్యముల్ సంభవించె
ఎవడు డైరాసుర కృత్యంబులన్నింటి
మేలు మేలని చాలమెచ్చుకొనియె
తే। గీ। ఎవడు నూతనచట్టంబు నిత్తుమంచు
నీపరోమాఖువిషకుంభమిడెనో మనకు,
ఎవని "ఛీ ఛీ యికేకుమం" చెల్లరనిరో
అట్టి ఛెమ్సుఫర్డు ప్రభుత్వమంతరించె।

అనగా మన వైస్రాయిగానున్న ఛెలమ్సుఫర్డుప్రభువుగారి పరిపాలనమైపోయినది.

అప్పుడు :—

తే। గీ। దేశ మాసేతు హిమగిరితీవ్రమైన
యగ్నికణములగ్రక్కునో యనగ నుండె,
నపుడు 'వైస్రాయి' గాగ ధైర్యంబులేక
నెందరో వెనుదీయ; నానందమునను
బయలుదేరెను రీడింగు ప్రభువతండు
న్యాయమూర్తియు సన్మార్గ డనుచు మ్రోగ।

ఈరీడింగు ప్రభువుగారు వైస్రాయిపదవి గైకొని పరిపాలన మారంభించిరి. ఈయననుగూర్చి మాత్రము చాలమంచియభిప్రాయ ముకొంతవరకు దేశమున వ్యాపించెను. కాని యీగడ్డలో ప్రవేశించుటతోడనే యెట్టివారికిని తత్వము మారిపోవును. ఆయన పరిపాలన మారంభమగుటతోడనే,

తోహార.

వివిధనాయకుల వివిధ తెగలను పిలిచెను రీడింగ్ ప్రభువు
సవినయమున వారెల్లరు వచ్చియు సంగతులన్నియుమనవి
జేసి, రంతమాలవ్య ఘనునకు జెప్పెను ప్రభువొకమాట
వాసిగన్న శ్రీగాంధిదర్శనము నాసించెనవాడౌట॥

తే॥ గీ॥ అంతపండిత మాలవ్యసంతసమున
సహజసామర్ధ్యమును జూపిసత్వరంబు
గాంధిరీడింగు ప్రభువుల గలిపె, నపుడు
జరిగె దీర్ఘసంభాషణ యిరువురకును॥

ఆసమావేశము నందు గాంధి మహాత్ముడు తనయుద్యమము నకుగల మూలకారణముల విస్పష్టముగా నెఱింగించి, తనయుద్యమపవిత్రతయు, దౌర్జన్య రాహిత్య నిర్మలత్వమును, తేటతెల్లమగుట్లు వెల్లడించుండ, రీడింగు ప్రభువు మహాత్ముదాలిచే మదరాసునందొ సంగబడిన తీవ్రగంభీరోపన్యాసము దౌర్జన్యమునుపురిగొల్పుట లేదాయని ప్రశ్నించెను. అప్పుడుమహాత్ముడు ఆలీసోదరులు తనతోపాటు మనోవాక్కాయకర్మలలో దౌర్జన్యముదలంపరనియు, అట్లనుకొనుటకై యెపుడైనను పొరబాటువశ నవకాశమిచ్చియున్న యెడల దానికి వారు వెంటనేపరిహారముగావింతురనియు సెలవిచ్చెను. ఆలిసోదరులు దౌర్జన్యమునకు గడంగకుండు నంతవరకు ప్రభుత్వమువారు వారికిని మరి యెవ్వరికిని యేవిధమైన నిర్బంధములను గలిగించదలచుకొనలేదని రీడింగు ప్రభువు వాగ్దానము జేసెను. గాంధిమహాత్ముడు తనయుద్యమము

నందు కార్జన్యముండదని వాగ్దత్త మిచ్చెను. అంత చాలసేపు వివిధాంశములను చర్చించి వారిసమావేశమును ముగించిరి.

తే॥ గీ॥ శాంతియుతమైనదియును కార్జవ్యరహిత
మైనదియు పవిత్రోద్యమమందు మెలగు
నంతవరకును దౌర్జన్య మసలెదలచ
మనుచు గాంధిగా నాలీద్వయంబుచాలు॥

దేశమంతయు గాంధి రీడింగుల సమావేశఫలిత మేమగునా యని యెదురు చూచువారును, గాంధి రీడింగును జూచుట పొరపాటను కొను వారును రీడింగు ప్రభువు గాంధినిగూడ వలలోవేసికొనెనను వారును గాంధి రీడింగు ప్రభువును వశపరుచుకొనెనను కొనువారును వివిధరీతులనుండ —

గీ॥ గాంధినియమించినట్టి యాగడువుగలందు
వారము దినంబు, లింకను జేరలేదు
సగము ధనమైన, నధికమా సభ్యులైన,
గాంధి కపజయమగునంచు కలవరంబు
గలిగె నక్కటా దైవసంకల్పమేమొ॥

అప్పుడు శ్రీగాంధి భగవానుడు కేవల విశ్వరూపము ధరించి నాడోయన బయలుదేరగా బొంబాయి ప్రాంతముల లక్షలకు లక్షలు ధనము నలుప్రాంతములనుండి వర్షింపసాగెను. ఈరీతిగానన్ని మండలము లందును నాయకులు నిద్రాహారములు లేక కృషిసల్పిరి. అప్పుడు, గడువు దినమింక రెండురోజులున్నదనగా కోటి రూప్యము లకు కొద్ది లక్షలు మాత్రము తగ్గువనియు, త్వరలో పూర్తియగున నియు మహాత్మునికి తంతివార్తలరుదెంచెను. ఆమరునాడు ఒకటి రెండు లక్షలు మాత్రము తక్కువ యని తంత వచ్చెను. తుదకు గడువు నాడు

మధ్యాహ్నమునకు కోటిరూప్యంబులకు తొమ్మిది పది లక్షలధికముగా లభించినవని మహాత్ముని తంతి వార్త వచ్చుట తోడనే భారత దేశ మెల్లయు నపరిమితానంద కోలాహలము నందు మునిగి తేలుచుండెను.

జే శ్రీమద్రామారణగోవిందో హరి.

జే య్ శ్రీ మహాత్మ గాంధికి జె య్.

తే॥ గీ॥ ఆకసమునుండి భగవానుడంపి నట్టి
పుష్పవర్షమో యన రూప్యములుమహాత్ము
హస్తములరాలి దిగ్విజయంబు గలిగ
నలుదిశలు మ్రోగ శ్రీ గాంధి నామమపుడు॥

రాట్నముల విషయములో నిదివరకే యఖండవిజయము చేకూరెను. సభ్యుల సంఖ్య నానాటికి వృద్ధియగుచుండెను. అప్పుడు, కోటివనూళ్లు ముగిసినపిమ్మట జేయవలసిన పనిని గురించి గాంధి యిష్టానుసారముగా కాంగ్రెసంఘమువారిల్లు నిర్ణయించిరి,

సీ॥ ఆంగ్లేయు లిచ్చోటికరుగుదెంచుటె యిట
వర్తకమును జేసి బ్రతుకుకొరకు
ఆంగ్లేయులకు గల యాడంబరంబెల్ల
మనదేశవర్తకంబుననె గలదు
ఆంగ్లేయులకు నెట్టి యౌన్నత్యమేయున్న
నది వారి వర్తకమందె గలదు
ఆంగ్లేయుల బ్రతుకె యాధారపడియుండె
భరతదేశము కొను వస్త్రములను

తే॥ గీ॥ గాన వారికి గల యహంకారమెల్ల
మనదు హస్తంబులనెయున్నదని యెఱింగి,

ముందు పరదేశవస్త్రముల్ ముట్టుకొనక
వారి బలమెల్ల నిర్మూలపరచుడయ్యా!

ఈవిషయమును సంపూర్తిగా నెరవేర్చుటకు మరల నొక గడువును బెట్టి గాంధిమహాత్మును హెచ్చరించుచుండ,—

తోహార

1 తుప్పుపట్టిన రాట్టములన్నిటి దులిపి పైకిదీసి
చప్పుచప్పున దారము నెంతయు జనులెల్లను దీసి,

2 స్వచ్ఛమైన రాట్టంపుగుడ్డలను సరసముగా నేసి
తుచ్ఛమైన యావిదేశగుడ్డల ద్రోసి యాహుతిగ జేసి!

3 భరతమాతృదౌర్భాగ్యము బాపగ ప్రజలెల్లరు పూనుకొని
నెరవేర్చిరి తమ ధర్మము త్వరలో సౌఖ్యముగాంచగను.

గాంధి భగవానుని కార్యక్రమమిట్లు జయప్రదముగా కొనసాగుచుండ ప్రభుత్వమువారదిసై ప్రజాలక వైస్రాయిగారు గాంధిమహాత్మునితో సమావేశసమయమున జేసిన వాగ్దానమును క్రమక్రమముగా నడుగంటించి, చిత్రవిచిత్రవిధముల నిర్బంధములను ప్రారంభించిరి :—

సీ॥ కల్లుసారాయి త్రాగంగవద్దని జెప్ప
వారిని నిర్బంధపరచినారు*
శాంతంబు నెలకొల్పు జనులను నూటన
ల్బదినాలుగును బెట్టి బాదినారు
శాంతంబుగానున్న జనుల నే విధినైన
పురిగొల్పి యాగ్రహపరచినారు
ఎరుక లేనాదుల కేర్పడ్డ సెక్షనుల్•
గురిపించి యవమానపరచినారు

* 144వ సెక్షను. ఇది ప్రయోగింపబడినవారు, నియమింపబడిన ప్రదేశములలో నడుగుపెట్టి యుపన్యాసములీయగూడదు.

• ఇది అల్లాకుజనముపై దొమ్మి పరారువ నేరముల కుపయోగింపబడును.

తే॥ గీ॥ అచ్చటచ్చట మెల్లగానప్పుడప్పు
డొకరి నిరువుర బంధించుచుండి రిపుడు;
నేరమేమియొ యేమేమికారణములొ
పట్టుకొనిన పిమ్మటనె యేర్పరచుచుండ్రి॥

పంజాబు రాష్ట్రమునందనేకులు నిర్బంధింపబడిరి. ఇతరచోట్ల గూడ నచ్చటచ్చట నిర్బంధములు హెచ్చుచుండెను, ధార్వారు మండలమున మరల పంజాబులో జరిగినట్లు ఘోరహత్యలు జరిగినవి. తుపాకులు గాల్చుటయు జనులు గూలుటయు తటస్థించెను. గుంటూరు మండలమున పల్నాటి సీమలో మండల నాయకులగు శ్రీయుత ఉన్నవ లక్ష్మినారాయణగారిని నిర్బంధించుట వలన అచ్చటతీవ్రమగు యుత్సాహము బయలుదేరి. గుంటూరు పట్టణమునకు గూడ వ్యాపించెను. అచ్చట ఆంధ్రదేశ నాయకుండగు శ్రీయుత దేశభక్త కొండవెంకటప్పయ్య పంతులుగారు మరినలుగురితో సహా అరెస్టుచేయబడెను. రాష్ట్ర మునందెల్లడలను నిప్పంటుకొనినట్లయ్యె. న్యాయవాదులు కోర్టులను బహిష్కరించిరి. స్వదేశదీక్ష హెచ్చుపోయెను. ఈస్థితి నరసి వ్యవహారము బాగుండలేదని దేశభక్తుడు యితర నలుగురును విడుదల జేయబడిరి. ఈవ్యవహారము లిట్లుండ,

తోహర.

౧ పలుచోట్లను విప్లవము లిట్లు సంభవమగు నుండ
మలబార్ మండలి మాపలాలలో కలవరమగుచుండె॥

౨ మాపలాలు రణశూరులౌ మహమ్మదు మతంబువారు
కోపోద్రేకమనస్కులై మహోగ్రులుగానున్నారు॥

౩ మతమున కవమానము వినియును మండిపడిరి వారపుడు
పతిత పావనుడు యాఖుబ్ హుస్సేన్ పరుగిడెనటకపుడు॥

౪ అసహాయోద్యమమును దెలిపియు శాంతిము బోధింపగదలచె
అసలే రావలదని కలెక్టరాయన నాటంకము పరచె॥

NATIONAL ARCHIVES OF INDIA

అట్లుమలబారు మండలాధికారి యాజ్ఞాపించి యాఖుబ్ హుస్సేన్ ఆయాజ్ఞ నుల్లంఘించునని యెగిగి యాయనను బట్టి ఆరుమాసములు శిక్షవిధించెను

తే॥ గీ॥ అసలె నిప్పంటు కొనియె పైకొసరంగ
వీచెపడమటిగాలి చెప్పెడి దికేమి
మంటలెగసెను మలబారుమండలమున
రాజ్య వర్గంబునకు సంబరంబు హెచ్చె॥

అప్పుడు వెనుక పంజాబులో జరిగిన ఠంగము ప్రజలొక వేళ మరచి రేమోయని మరలఁ బ్రభుత్వము వారు ప్రదర్శించిరి. సైనిక శాసనమును ప్రవేశ బెట్టిరి తుపాకులను గాల్చిజనులను ధ్వంసముచేసిరి. మాపలాలును ఎదురు తిరిగి యుద్ధముచేసియు రైళ్లు తంతి తీగెలు చెడగొట్టియు ధనము దోచుకొనియు ఘోరకృత్యములు చేసిరి. వారిని శాంతచిత్తులను జేయుటకు అసహాయవాదుల నెవరినియచటికరుగ నీయ లేదు. కావలసిన దంతయుజరిగినది.

అప్పుడు మహాత్ముడు బొంబాయిప్రాంతములలోనుండి విదేశ వ్యాపారముచేయుచున్న టోకువర్తకులనందరికి కట్టుబాట్లనేర్పరచి, వారి విదేశవర్తకమును మాన్పించుటకయి యహోరాత్రములు నిద్రాహారములేక పని చేయుచుండెను. ఆసమయమున యీ మలబారువార్త విని చాలదుఃఖించి, తన పనులన్నిటిని సాధ్యమైనంత త్వరలో ముగించుకొని, మహమ్మదాలీయును ఆయన ధర్మపత్ని మొదలగు వారిని వెంటబెట్టుకొని చెన్నరాజధానికి పయనమై రైలులో వచ్చుచుండెను. మహమ్మదాలీగారిని మలబారు పంపి మాపలాలను శాంతి పరుపనుద్దేశించెను.

తే॥ గీ॥ వారలెల్లరు వాల్తేరువరకు వచ్చి
యచటనున్న జనుల కుపన్యాసమిడగ
రైలుదిగి నాలుగడుగులు రాగనే మ
హమ్మదాలిని చెరబట్టి రక్షకటకులు॥

ఆకస్మికముగా గలిగిన యీవిపత్తున కొంతమాత్రమును చలించక సహజమనోదండితో నచ్చట నున్నవారినందరిని నోదార్చి జనులందరికి హితవు జెప్పి మహాత్ముఁడును ఆలీబీగాం (మహమ్మదాలీ గారిభార్య) మొదలగు వారితో చెన్నపురంబు జేరి పిమ్మట దక్షిణదేశంబునను దత్తమండలములను కొంతవడి ప్రచారము చేసి మరల స్వస్థానమునకు జేరి.

తో హ ర.

తమ్ముని బట్టియు నన్నను విడుచుట తప్పని గాబోలు
పిమ్మట బట్టిరి షౌకతాలిని, నెమ్మది చెడ్డదిచాల॥
అంత శారదా పీఠశంకరాచార్యుల వారిని బట్టి
వంతముతో కిచ్లూ నాయకుని పట్టి ఖయిదులో నెట్టి.

వీరందరిపైని కరాచీ ప్రభుత్వమువారు మోపిన నేరమునకై పట్టుకొనిరట. లోగడ కరాచీలో ఖిలాఫతు సభయందు వీరందరును ప్రభుత్వసైనికులు రాజీనామా యియ్యవలయునని తీర్మానించినందుకై వీరిని బట్టుకొనిరట. వారు ప్రస్తుతము కరాచీలో కారాగృహము నందున్నారు. విచారణజరుగుచున్నది.

తే॥ గీ॥ అచట నటులుండ, నిచ్చట యాంధ్రరాష్ట్ర
మందు బ్రహ్మపురంబులో నాంధ్రసభల
జరిపి నాయకులెల్లరు మరలుచుండ
ఆంధ్రసభకు సభ్యుడౌ నతని బట్టి
వత్సరము శిక్ష వేసిరి ప్రభువులార॥

తరువాత ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారికి బ్రహ్మపురంబున నోరెత్తరాదని 144 సెక్షన్ ప్రయోగించిరి. అప్పుడు సహజపరాక్రమము వెల్లడి యౌనట్లు ఆ గోపాలకృష్ణుండు కలెక్టరునకు,

తే॥ గీ॥ నేను రేపే సభను జేతు నిశ్చయముగ
నీయనుజ్ఞ నా కడ్డు కానేరదింక
చేయగల్గిన పనియేమొ చేసికొనుము
అనుచు బంపెను తంతివార్తను బలారె!

ఆప్రకార మాధీరుడు సభను గావించి మహాగంభీరముగ నుపన్యసించె. అంతట ప్రభుత్వము వారాయనను బట్టుకొని రెండు మూడు నేరములను మోపి ఒక సంవత్సరశిక్ష విధించి జైలుకంపిరి.

తోహార

ఈవిధ నిర్బంధము లెల్లెడలను వృద్ధిగాంచుచుండె
ఏవేళకు నే విపరీతంబో యెవరికి తెలియకనుండె
ప్రజలెల్లరు సీలాటికష్టముల పడ సంసిద్ధులుగానుండిరి
నిజము నిజము నిశ్చయము స్వరాజ్యము నెరవేరును సుఖనుమరు॥

ఈవిషయములన్నింటిని గమనించి కాంగ్రెస్ స్థాయిసంఘము వారు బొంబాయిలో సమావేశమై కొన్నివిషయములాలోచించిరి. విదేశవస్త్ర బహిష్కారము ముగియువరకును శాసనతిరస్కారమున కర్హ్హలము గామనియు, అందువలన ప్రజలెల్లరావిషయమున నెక్కువశ్రమజేయ వలయుననియు తీర్మానించిరి. మరియు ఆలీసోదరులు మున్నగువారు నిర్బంధింపబడిరి. గావున వారేపనిని జేసిరో (అనగా సైనికులను చాలించుకొమ్మనుట) ఆపనిని అన్ని గ్రామములవారును నెరవేర్చవలసినదనియు, ఆప్రకారము కరపత్రముల వ్రాసిప్రకటింపవలెననియు తీర్మానించిరి. దేశమంతటను ఆప్రకార మాచరించుచున్నారు.

సీ॥ జనులార పరదేశమున జేయు గుడ్డలు
తాకకుండగలేరె? ధర్మమగునె?
భరతపుత్రికులార స్వాతంత్ర్యమును గల్వ
రాట్నంపు గుడ్డలెగట్టలేరె!

హైందవులార దాస్యము బాపుకొనుటకు
రాటంబు త్రిప్పభారంబెవ్వరికు ?
ఆర్యులారా, మీదుమర్యాదగాపాడు
కొన స్వదేశపు గుడ్డకొనగలేరె;
తే॥ గీ॥ పెద్దపనిగాదె, యిది నెరవేర్తురేని
చేరువగు స్వరాజ్యమనుచు జెప్పుచుండె
గాంధి భగవాను డదినమ్మకంబులేదె ?
వెనుకవముందేల యిది నెరవేర్పుడయ్య॥

భరత వాక్యము.

మూడు నెలలలో భారతభూమికి మోక్షముగల్గిస్వరాజ్యమగుగాక
నేడుబంధముల నున్న వారినిర్బంధము లెల్లతెగుగాక
త్యాగము జూపెడి వీరులందరిని దైవము మెచ్చి సుఖంబిడుగాక
బాగుగ భారత పుత్రులెల్లరును స్వాతంత్ర్యులుగా మనుగాక।

మంగళం.

రాగం-వసంత-ఆదితాళం.

భరతమాత మంగళం - పైడిభూమి మంగళం
పరమమునుల గన్నతల్లీ పరమపావనీ మహావనీ॥ మం॥
అసమానంబగుతల్లీ యశముగాంచినతల్లీ
పసగలతనయులతల్లీ సంతసమిడుకల్పతల్లీ। భ॥

సత్వర స్వరాజ్య ప్రాప్తిరస్తు.
సర్వేజనాః సుఖినోభవంతు.

ఇది, శ్రీవత్సగోత్రపవిత్ర దామరాద్వంశ గోపాలకృష్ణ రంగమాంబా జ్యేష్ట పుత్ర పుండరీకాక్ష నామధేయప్రణీతంబగు “శ్రీ కలియుగప్రహ్లాద” అను హరికథయందు సర్వము సంపూర్ణము.

# గాంధి విజయము

ఇది ఐదంకముల నాటకము.

ఇందు అరవిందుని తపస్సు, అరవింద గాంధి సంప్రదింపు, షౌకతాలీ యాగ్రహాంతరము గాంధి శాంతోపదేశము పలువురు దేశీయుల యిక్కట్లు, కలకత్తా నాగపుర మహాసభలు, ఓట్ల హాస్యము, మితవాదుల స్థితి మున్నగు విషయములుండును. మంచికాగితము, గట్టి అట్ట, గాంధి పటము గలదు వెల ప్రత్యేకముగా యీసారి తగ్గించబడినది. ప్రతి 1 కి 0-12-0 మాత్రమే. డజను 1 కి 7-0-0.

25 కు పైన 100 కి 55-0-0.

## పాంచాల పరాభవము

ఇది ఐదంకముల నాటకము.

ఇందు పంజాబు హత్యలు జరిగినవి జరిగినటుల విపులముగా సులభశైలిలో రమ్యముగ వర్ణింపబడినవి. ఇందు డయరాసుల పరిపాలనమును, పాంచాల మాత వస్త్రాపహరణము: శ్రీకృష్ణుని జన్మస్థాన వర్ణనమును, అమృతసర కాంగ్రెసు మహాసభయున్ను మొదలగుగల రంగములు చూచియు, చదివియు తీరవలయును.

మంచి కాగితము చక్కని గట్టి అట్ట 100 పేజీలు.

చిల్లర వెల 0—12—0

కమీషను 1 డజను ప్రతులు 7—0—0

25 ప్రతులకు పైన 100 కి 55—0—0

## గాంధి మహోదయము

లేక.

## నవయుగారంభము

ఇందు జగచ్ఛాసన సభ, అనగా పరమేశ్వరుని లోకపరిపాలనా విధానము. వివిధావతారములు రాముడు, కృష్ణుడు, మహమ్మదు, క్రీస్తు, తిలకు మున్నగువారు దేవుని నడుగు ప్రశ్నలు, తిలకు మరణము, తిలకు స్వర్గారోహణ సమయమున శ్రీవిష్ణు భరతమాతల సంవాదము, గాంధి మహోదయము అనగా గాంధి మహాత్ముని యోగా,

NATIONAL ARCHIVES OF INDIA

రంభము మున్నగునవి చదివి తీరవలయును. వెల ప్రతి 1 కి 0—8—0
డజను ప్రతులు రు 4—8—0, 25 ప్రతులకు పైన 100 కి రు 84—0—0

# గుంటూరిగొప్ప

చిన్నన జంగంకథ మాస్టరు. గుంటూరు మండల రాజకీయచారిత్ర, అనగా చీరాల, పేరాల విషయము, రేపల్లెవిషయము, పల్నాడు అల్లరులు, గుంటూరు దురంతములు మున్నగునవి విపులముగా తేటపదములలో వర్ణింపబడినవి. గుంటూరి నాయకులపై చక్కని పద్యములును గలవు. వెల 1 కి 0—8—0

100 కి రు 12—0—0 డజను 1 కి 1—11—0

# కలియుగప్రహ్లాద

[హరికథ]—చక్కని పద్యములు, సాగనైనమట్లు, సత్యాగ్రహవ్రతము పంజాబు దురంతములు తిలక్ మరణము గాంధి యుగారంభము కలకత్తా నాగపుర మహాసభలు ఓట్లహాస్యము బెజవాడ సమావేశము, మలబారు మొదలైన అల్లరులు అలీసోదరులు గోపాల కృష్ణయ్యగార్ల నిర్బంధము, మహాత్ముని చెన్నరాష్ట్ర సంచారమువరకు సులభశైలిలో వర్ణింపబడినవి. వెల 1 కి 0—10—0

డజను 1 కి రు 6—0—0. 100 కి రు 45—0—0

# సంస్కారిణి

ఐదంకముల నాటకము.

సాంఘిక విషయములు అనగా హిందూమహమ్మదీయ క్రైస్తవమతములు, బ్రాహ్మణ బ్రాహ్మణేతర కులవిచక్షణ, పంచముల విషయము త్రాగుడు వగయిరా వర్ణింపబడినవి. త్వరలో వెలువడును.

# స్వారాజ్యలక్ష్మీవ్రతకల్పము.

వెల 0—10—0

ఇది దిడుగు నరసింహారావుగారిచే వ్రాయబడినది. ఇందు సహస్రనామములతో మాతను పూజించుటయు, మంచి సంస్కృత శ్లోకములును గలవు. స్త్రీలకు క్కిలి ఉపయుక్తము

☞ పై పుస్తకములకు స్వరాజ్యసోపాన నిలయము, గుంటూరు అని వ్రాయుడు.

# తప్పొప్పుల పట్టిక

| పేజీ | పంక్తి | తప్పు | ఒప్పు. |
|---|---|---|---|
| 18 | 67 | రెండుపంక్తులకుబదులు— | పశ్చిజలభాధింపగాసాగె ప్రభువరాలి |
| 11 | 7 | కర్ణాళాయవంగ | కర్ణబతెలంగు |
| 14 | 8 | విధాన | స్ఫురింప |
| 23 | 18 | నిరంకుశపరిపాలనను | నిరంకుశమవనిలేకను |
| 1 | 8 | ధీనుతులు | వేసుతులు |
| 3 | 6 | యాళించి | యాచించి |
| 6 | 14 | గుండునూడు | గుండుసూడు |
| 7 | 14 | టకని | టకను |
| 8 | 3 | నుతులు | సుతులు |
| 8 | 18 | పూను | పూను |
| 9 | 8 | గల్ల | గల్గ |
| 10 | 4 | నప్డపుడె | లప్డపుడె |
| 10 | 15 | కఠంబు | కంఠంబు |
| 12 | 12 | సత్యాగ్ర | సత్యాగ్రహ |
| 13 | 7 | అనురాధ | అసురాధ |
| 21 | 17 | కాంగ్రెను | కాంగ్రెసు |
| 21 | 24 | రాక్షనులు | రాక్షసులు |
| 22 | 15 | కాటపట్టైవా రిమధ్యనుండ | ఆటపట్టైయుండ వారిమధ్య |
| 40 | 8 | గ్రామగ్రామము | గ్రామగ్రామముల |
| 45 | 2 | ఈశ్వరుండండె | ఈశ్వరుండుండ |
| 47 | 1 | గలందు | గలదు |
| 49 | | * ఈమాట 15 పంక్తికిగాక 16 పంక్తికియుండవలెను | |
| | | కొసరంగ | కొసరవంగ |
| | 9 | ఆంధ్ర సభను సభ్యత్వుడైయుళయుగొన్న కో... రాయని గూడబట్టి వత్సరము శిక్షవేసిరి ప... | |

తనువాత]

... సహజ ... సాహసపౌరుషముల వెలయ

... జై...

# రహస్యము

మిత్రులారా! మేము తెనాలి గ్రామమందు "శీతారాం కంపెనీ" అను పేరుతో నొక పుస్తకముల షాపును స్థాపించి రెండు సంవత్సరము లయినది. మాదగ్గర, మాక్మిలన్ కంపెనీ, లాంగుమన్సుకంపెనీ, ఆనందకంపెనీ, శి. కుమార స్వామి నాయుడు, రామాకంపెనీవారల, అన్నిరకములయింగ్లీషు, తెనుగు, పుస్తకములు, మొదటిక్లాసు మొదలు, మెట్రిక్యులేషను క్లాసులవరకు అన్నిరకముల బుక్కులు, ఆనంద కంపెనీవారి భారత భాగవత, రామాయణాదులు, వావిళ్ల రామస్వామి శాస్త్రులవారి, తెనుగు సంస్కృత గ్రంథములన్నియు, బళ్ళారి రామకృష్ణమాచార్లగారివి, చిలకమర్తి లక్ష్మీనరశింహం గారివి, దామరాజు పుండరీకాక్షుడు గారి స్వరాజ్యనాటకములు యింకా యితర కంపెనీలవారల నాటకములు, నవలలు, ప్రబంధములు, యితిహాసములు, అన్నిరకముల హైస్కూలు పుస్తకములు, స్కూలు మాష్టర్లకు కావలశిన మ్యాపులు వగయిరాలన్నియు, యింకా తమకే బుక్కులు కావలశినను, బాలాజీదాసుగారి హరికథలన్నియు మాదగ్గరగలవు. ధరలు చాలా సరసము. ఆర్డర్లు యిచ్చిన మానమ్మకము తెలియును. పోష్టుఖర్చు ఎక్కువయినందు వల్ల అడ్వాన్సులేని ఆర్డర్లు పంపుట లేదు. చిరునామాలు స్పష్టముగా వ్రాయవలెను.

పుస్తకములు వలయువారు:—

శీతారాం అండ్ కో

బుక్కుసెల్లర్సు- తెనాలి.

[గుంటూరు జిల్లా.]

చంద్రికా ముద్రాక్షరశాల.

NATIONAL ARCHIVES OF INDIA

# స్వరాజ్యసోపానపంక్తిప్రచురములు

ఇవి యీ స్వరాజ్య సంవత్సరమందు సుమారు మాసమున కొకటి చొప్పున వెలువడుచుండును. ఇప్పటికి 5 గ్రంథములు వెలువడినవి. ఈగ్రంథములను ప్రతిమాసము తెప్పించుకొను వారికి చాల పోస్టుఖర్చులు తగులునని సంవత్సరచందాగా రు 5—0—0 నియమించినాము. ఈడబ్బుముందు కట్టినవారికి వి. పి. ఖర్చులతో పనిలేకుండా ప్రతినెలకు 1 పుస్తకము పంపబడును. ఎప్పుడు చేరినను వెనుకటి గ్రంథములు కూడ పంపబడును. చందాముందే చెల్లించవలయును, పోషకులుగా నుండగోరువారికి చందా రు 10—0—0లు. వారికి మంచిగ్లేజు పుస్తకములు పంపబడి వారి నామములు ప్రతిపొత్తమునందును పేర్కొనబడును.

ఇట్లు విన్నవించు,
గ్రంథకర్త.

---

## కలియుగప్రహ్లాద

| | | |
|---|---|---|
| ధరలు | 1 ప్రతి | రు 0=10=0 |
| | 12 ప్రతులు | 6=0=0 |
| | 25 కు పైన నూటికి | 46=0=0 |

N. B: మాగ్రంథములన్ని తెప్పించుకొనువారికి పోస్టేజి ఉచితము,

☞ స్వరాజ్యసోపాననిలయం

గాంధిపేట,

గుంటూరు.

NATIONAL ARCHIVES OF INDIA